పెన్ పవర్

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు


విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 365 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం శుక్రవారం 6 నవంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 365 PAGES : 8 EDITOR : G. A. RAO (ANAND GANTYADA) PUBLISHED : THADEPALLI GUDEM FRI 6 NOVEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సాగిన ప్రక్రియ
- ప్రాథమిక అంచనాల ప్రకారం 65--68% పోలింగ్ నమోదు
- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు

పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రక్రియ చాలా వరకు ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు.

- మిగతా 2లో



- ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ వేళ పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు
- కర్నూలు జిల్లా గుమ్మనూరులో తెదేపా, భాజపా శ్రేణుల మధ్య ఘర్షణ.. ఆరుగురికి గాయాలు
- కడప జిల్లా పులివెందులలో రాళ్లు, పెట్రోల్ బాంబులతో పరస్పర దాడులు
- అనంతపురం జిల్లా మరుట్లలో బ్యాలెట్ బాక్సును ధ్వంసం చేసినట్లు ఆరోపణలు
- పోలీసులపై దాడిలో ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలు
- పోలేపల్లి, చిందర్లపల్లిలోనూ రాజకీయ పార్టీల కార్యకర్తలపై దాడులు
- ఉద్రిక్తతల నేపథ్యంలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు జిల్లాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో రాజకీయ పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. రాళ్లు, కర్రలతో దాడులు చేయడంతో పాటు పెట్రోల్ బాంబులు విసిరిన ఘటనలు కలకలం రేపాయి. మరోవైపు పోలింగ్ కేంద్రంలోకి చొరబడిన కొందరు బ్యాలెట్ బాక్సును ధ్వంసం చేయడం ఆందోళన కలిగించింది.

గుమ్మనూరులో తెదేపా, భాజపా శ్రేణుల మధ్య ఘర్షణ

కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం గుమ్మనూరులో తెదేపా, భాజపా కార్యకర్తల మధ్య వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. పోలింగ్ కేంద్రంలోకి వెళ్తున్న వైకాపా ఏజెంట్‌ను భాజపా నేత నారాయణ ప్రశ్నించడంతో ఇరు పార్టీల శ్రేణుల మధ్య వాగ్వాదం మొదలైంది. పరిస్థితి అదుపుతప్పడంతో ఇరువర్గాలు కారం పొడి చల్లుకుంటూ రాళ్లు, కర్రలతో పరస్పరం దాడులకు దిగాయి. ఈ ఘటనలో ఆరుగురు గాయపడ్డారు.

పులివెందులలో పెట్రోల్ బాంబులతో దాడులు

కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని ఎర్రిపల్లెలోనూ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలింగ్ కేంద్రం వద్దకు పెద్ద సంఖ్యలో వైకాపా కార్యకర్తలు చేరుకోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో తెదేపా, వైకాపా శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణకు దారితీసింది. ఇరువర్గాలు రాళ్లు, పెట్రోల్ బాంబులతో దాడులకు దిగడంతో పరిస్థితి భయానకంగా మారింది. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను చెదరగొట్టారు. పోలింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

- మిగతా 2లో

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు..
కూటమిపై జగన్ ఫైర్



తాడేపల్లి: ఇప్పుడు జరుగుతున్నవి ఎన్నికలేనా? అని వైకాపా అధ్యక్షుడు వై.ఎస్. జగన్ ప్రశ్నించారు. శకుని మాయాపాచికల మాదిరిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. అధికార దుర్వినియోగం, రౌడీయిజంతో ఎన్నికలు నిర్వహించారని ఆక్షేపించారు. తాడేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడారు. ఇవి ఎలక్షన్లో.. సెలక్షన్లో తెలియడం లేదని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి రాబోయే తరాలకు తప్పుడు సందేశం

- మిగతా 2లో

చెన్నైలో వైఎస్ అనిల్ కుమార్తె వివాహ వేడుక..
ఒకే వేదికపై జగన్, సీఎం విజయ్, కేటీఆర్

- చెన్నైలో వైఎస్ కుటుంబ వివాహ వేడుకకు హాజరైన జగన్ దంపతులు
- నూతన వధూవరులు శ్రేయ-ఉజ్వల్‌ను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు
- వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సీఎం విజయ్, నటి త్రిష
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పెళ్లి వేడుక ఫొటోలు



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధ్యక్షుడు జగన్, ఆయన అర్ధాంగి వైఎస్ భారతి చెన్నైలో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుక పలువురు రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖుల కలయికతో ఓ అరుదైన ఘట్టానికి వేదికైంది.

- మిగతా 2లో

చంద్రబాబుపై కేసులు.. సీబీఐ విచారణ పిల్‌పై
హైకోర్టులో వాడివేడి వాదనలు

- సీఎం చంద్రబాబుపై సీఐడీ కేసుల బదిలీ పిల్‌పై విచారణ
- కేసులను సీబీఐకి అప్పగించాలని పిటిషనర్ అభ్యర్థన
- కేసుల్లో ఆధారాలు లేవని, ఇప్పటికే మూసివేశామని ప్రభుత్వ వాదన
- వాదనల అనంతరం విచారణను నవంబర్ 10కి వాయిదా వేసిన హైకోర్టు

పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై గతంలో సీఐడీ నమోదు చేసిన కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టులో విచారణ జరిగింది. నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా విచారణ జరిపించాలన్న ఈ పిల్‌పై గురువారం ఇరుపక్షాల వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ నేతృత్వంలోని ధర్మాసనం,

- మిగతా 2లో



పోలింగ్‌తో పనేలేదు..
కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి రాజ్యసభ ఎన్నిక ఏకగ్రీవం



పెన్ పవర్ డెస్క్: బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో హర్దీప్

- మిగతా 2లో



“సాయన్న పేరులోనే సాయముందిరా!”..
పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి

- వైసీపీకి రాజీనామా చేసి, సొంత పార్టీ ఏర్పాటు చేస్తున్న విజయసాయిరెడ్డి
- నవంబరు 11న పార్టీ పేరు ప్రకటించనున్న వైనం
- సన్నాహక గీతంతో పార్టీ ఏర్పాటు ప్రక్రియ ముమ్మరం

- మిగతా 2లో

ఆ సమాధానాలు తట్టుకోలేక
పారిపోతారు
రాహుల్‌పై అమిత్‌షా ధ్వజం



పెన్ పవర్ డెస్క్: ప్రధాని మోదీ బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తోన్న డిమాండ్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తప్పుపట్టారు. రాజకీయ చర్చను వీధుల్లో కాకుండా పార్లమెంట్‌లో పెట్టాలని మంత్రి సవాల్ విసిరారు. ప్రభుత్వం

- మిగతా 2లో



అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే
24 గంటల లెక్క..
అరెస్ట్ పై పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన!

- వాస్తవ నిర్బంధ సమయం నుంచే 24 గంటల లెక్క
- అధికారిక అరెస్టు నమోదు సమయం ప్రాతిపదిక కాదన్న సుప్రీం
- ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని సూచన
- గడువు దాటితే వెంటనే విడుదల చేయాలని స్పష్టీకరణ
- అసలు నిర్బంధ సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సూచన

- మిగతా 2లో

జంతర్ మంతర్ హింస.. ఎలాంటి
ఫిర్యాదులూ అందలేదు

పెన్ పవర్ డెస్క్: కాక్రోచ్ జనతా పార్టీ జులైలో జంతర్ మంతర్‌లో నిర్వహించిన ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై సుప్రీంకోర్టు ‘హైపవర్డ్ విచారణ కమిటీ’)ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, హింస వల్ల ప్రభావితమైన వ్యక్తుల నుంచి



- మిగతా 2లో



లద్దాక్ ప్రాంతాల్లో కరెంట్ ...

మనిషికి బలంగా అనుకుంటే ప్రకృతి కూడా సహకరిస్తుంది. ప్రతికూల పరిస్థితి కూడా చిన్నబోతుంది. ఎముకలు కొరికే చలి.. కనుచూపుమేర మంచుకొండలు.. అడుగు తీసి అడుగు వేయాలంటే కష్టం.. ఇలాంటి చోట కొంతమందికి పనే దైవం. విధి నిర్వహణే వారికి శిరోధార్యం ఇలాంటి ఇబ్బందుల్లో కూడా వారు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. ప్రజల ఇబ్బందులతో పోల్చితే.. ఇవి ఒక ఇబ్బందులా అని వారు అనుకున్నారు.. అంతేకాదు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రాణాల సైతం లెక్క చేయలేదు. దీనికి సంబంధించిన ఒక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది.జమ్ము కాశ్మీర్లోని లద్దాక్ ప్రాంతంలో విద్యుత్ సౌకర్యాలను మరింత పెంపొందించేందుకు కార్మికులు కృషి చేస్తున్నారు. వారు చేస్తున్న పని ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలకు కూడా విద్యుత్ సదుపాయం కల్పించాలని లక్ష్యంతో అక్కడి ప్రభుత్వం అడుగులు వేస్తోంది ప్రభుత్వ లక్ష్యానికి తగ్గట్టుగా సిబ్బంది అత్యంత కఠినమైన వాతావరణంలో పని చేస్తున్నారు. ఉష్ణోగ్రతలు మైనస్ 10 డిగ్రీలకు పడిపోయినప్పటికీ పనులు ఏమాత్రం ఆపడం లేదు.వందల అడుగుల ఎత్తులో విద్యుత్ స్తంభాలు.. లైన్లకు సంబంధించిన పనులు చేస్తున్నారు. చుట్టూ మంచుకొండలు.. కింద లోతైన లోయలు.. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా సరే ప్రమాదం జరిగే పరిస్థితులు.. అయినప్పటికీ కార్మికులు ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పనులు చేస్తున్నారు.లద్దాక్ ప్రాంతంలోని నుబ్రా ర్యాలీ.. సియాచిన్ గ్లేషియర్ వంటి ప్రాంతాలలో పనులు జరుగుతున్నాయి. సాధారణ సమయంలో విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేయడమే చాలా శ్రమతో కూడుకుంటుంది. అలాంటిది మంచు ప్రాంతాలలో.. అత్యంత ఎత్తైన ప్రదేశాలలో విద్యుత్ సదుపాయం కల్పించడం అంటే మామూలు ఇబ్బంది కాదు. అక్కడి వాతావరణం ఇప్పుడు ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు. తీవ్రమైన చలి.. బలమైన గాలులు.. మంచు వల్ల పనులకు నిత్యం ఆటంకాలు కలుగుతూ ఉంటాయి. అయినప్పటికీ నిర్ణయించిన గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సిబ్బంది పనిచేస్తున్నారు.ఈ పనులకు సంబంధించిన వీడియోలు బయటికి వచ్చాయి. దీంతో చాలామంది కార్మికుల శ్రమను కొనియాడుతున్నారు. ప్రశంసలు కురిపిస్తున్నారు. మన ఇంట్లో వెచ్చగా ఉంటూ.. విద్యుత్ కాంతుల మధ్య జీవితాన్ని కొనసాగిస్తున్నామంటే.. దాని వెనుక ఇటువంటి కార్మికుల శ్రమ ఉంటుందని చాలా మంది వ్యాఖ్యానిస్తున్నారు. మైనస్ పది డిగ్రీల చలిలో.. వందల అడుగుల ఎత్తులో వారు చేస్తున్న ఈ సాహసానికి నిజంగా హాట్సాఫ్ చెప్పాల్సిందే.

చెన్నైలో వైఎస్ అనిల్ కుమార్తె వివాహ వేడుక.. ఒకే వేదికపై జగన్, సీఎం విజయ్, కేటీఆర్

- మొదటి పేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే, జగన్ బంధువు వైఎస్ అనిల్ రెడ్డి కుమార్తె శ్రేయ వివాహం ఉజ్వల్‌తో చెన్నైలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జగన్ దంపతులు, వేదికపైకి వెళ్లి నూతన జంట శ్రేయ–ఉజ్వల్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

ఈ వివాహ వేడుక ఓ అరుదైన రాజకీయ కలయికకు కేంద్రంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో పాటు తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా హాజరయ్యారు. ముగ్గురు కీలక నేతలు ఒకే వేదికపై కనిపించడం అక్కడున్న వారిని ఆకర్షించింది. జగన్ తల్లి వైఎస్ విజయమ్మ, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఆయన తనయుడు ఎంపీ మిథున్ రెడ్డి తదితరులు ఈ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.కాగా, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, ప్రముఖ నటి త్రిషతో కలిసి ఈ వేడుకకు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇరువురూ నూతన దంపతులను అభినందించారు. ఒకే వేదికపై రాజకీయ, వ్యాపార, సినీ రంగ ప్రముఖులు సందడి చేయడంతో ఈ వివాహ మహోత్సవానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.

ఆ సమాధానాలు తట్టుకోలేక పారిపోతారు

- మొదటి పేజీ తరువాయి

నుంచి వచ్చే సమాధానాలను రాహుల్ తట్టుకోలేరని ఎద్దేవా చేశారు.“బాధ్యతాయుతమైన చర్చ జరగాలని మీరు అనుకుంటే.. మీ ఆందోళనల్లో సత్యం, తర్కం ఉంటే.. రండి పార్లమెంట్‌లో చర్చించుకుందాం. ఎదురెదురుగా కూర్చొని మాట్లాడుకుందాం. కానీ, మా సమాధానాలను మీరు తట్టుకోలేరు. ఎప్పటిలాగే పారిపోతారు. పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగించడమే కాంగ్రెస్ (జశీఅస్త్రతీవం) పనిగా పెట్టుకుంది. బాయ్‌కాట్‌లను రాజకీయ వ్యూహంగా మార్చుకుంది. పార్లమెంట్‌లో కీలకమైన చర్చలను తప్పించుకుంటూ.. గందరగోళం సృష్టించేందుకు వీధుల్లో జనాలను సమీకరించుకుంటున్నారు” అని హరియాణాలో జరిగిన సభలో అమిత్ షా మండిపడ్డారు. హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో అమిత్‌షా, ఇతర కీలక నేతలంతా ‘లోక్‌తంత్ర బచావో, అరాజకతా హఠావో’ పేరిట పాదయాత్రలో పాల్గొన్నారు. సర్‌పై చర్చించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు. “2014లో సర్ ఉందా..? అయినా సరే మీ పార్టీ తుడిచిపెట్టుకుపోయింది. 2019, 2024లోనూ మీకదే పరిస్థితి. అప్పుడు కూడా సర్ లేదు. వీధుల్లో జనాలను సమీకరించే ప్రయత్నాలను రాహుల్ (ష్ణష్ట్రబశ్రీ ష్ణఅఎష్ట్రఱ) కొనసాగిస్తే.. భాజపా నుంచి తగిన సమాధానం వస్తుంది” అని పేర్కొన్నారు.

దేశాన్ని అస్థిరపరిచేందుకు విపక్షాలు విదేశీ శక్తుల సాయం తీసుకుంటున్నాయంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై బహిరంగ చర్చకు రావాలని రాహుల్ (ష్ణష్ట్రబశ్రీ ష్ణఅఎష్ట్రఱ) డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. మోదీయే విదేశీ శక్తుల అండతో ప్రధాని పీఠాన్ని కాపాడుకుంటున్నారని విమర్శించారు. లోక్‌సభలో చర్చ అంటారుకానీ తాను మాట్లాడకుండా మైక్ కట్ చేస్తారని ఆరోపించారు.

ఏపీలో పరిషత్ పోరు.. రణరంగంగా మారిన పోలింగ్ కేంద్రాలు!

అనంతపురంలో బ్యాలెట్ బాక్సు ధ్వంసం

అనంతపురం జిల్లాలోని కూడేరు మండలం మరుట్ల పోలింగ్ కేంద్రంలో తీవ్ర అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంది. వైకాపా నేతలు బ్యాలెట్ బాక్సును బయటకు తీసుకొచ్చి రాళ్లతో ధ్వంసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై కూడా దాడి జరగడంతో ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు.

మరికొన్ని ప్రాంతాల్లోనూ దాడులు

బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లిలో పోలింగ్ కేంద్రం వెలుపల ఉన్న తెదేపా కార్యకర్తలపై దాడి జరిగినట్లు సమాచారం. శెట్టూరు మండలం చిందర్లపల్లిలో పోలింగ్ కేంద్రంలోకి చొరబడిన కొందరు తెదేపా ఏజెంట్లపై దాడి చేశారు. ఈ ఘటనలో గాయపడిన అమిలినేని యశ్వంత్‌ను చికిత్స కోసం
ఆసుపత్రికి తరలించారు.వరుస ఘర్షణలతో పరిషత్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ఆందోళన వ్యక్తమవుతోంది. పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు ఆయా ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఏపీలో ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్.. రేపు కౌంటింగ్

మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఈరోజు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బాంబులతో దాడులు జరిగాయి. కొన్ని చోట్ల ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయితే, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల వల్ల పోలింగ్‌కు పెద్దగా అంతరాయం కలగలేదు.పోలింగ్
ముగిసిన వెంటనే అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ వాటిని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఏవైనా కేంద్రాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే, నవంబర్ 6న అక్కడ రీ–పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఫలితాల ఆధారంగా నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధుల ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

“సాయన్న పేరులోనే సాయముందిరా!”.. పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి

వైసీపీకి రాజీనామా చేసి సొంత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమైన రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి, తన పార్టీ విషయంలో కీలక అడుగు ముందుకేశారు. పార్టీ పేరును అధికారికంగా ప్రకటించకముందే, తన భావజాలాన్ని, లక్ష్యాలను ప్రతిబింబించేలా రూపొందించిన ఒక సన్నాహక గీతాన్ని గురువారం సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. “సాయన్న పేరులోనే సాయముందిరా.. విజయసాయిరెడ్డి అన్న అడుగులోనే విజయముందిరా!” అంటూ సాగే ఈ గీతం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీ పేరును నవంబర్ 11న ప్రకటించనున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ ప్రకటనకు కొద్దిరోజుల ముందే ఈ పాటను విడుదల చేయడం ద్వారా, ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. తన అనుచరుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకే ఈ గీతాన్ని విడుదల చేసినట్లు తెలుస్తోంది.ఒకప్పుడు వైసీపీలో నంబర్ 2గా, అత్యంత కీలక నేతగా చక్రం తిప్పిన విజయసాయిరెడ్డి ప్రస్థానం అనూహ్య మలుపులు తిరిగింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరఫున లోక్‌సభకు పోటీ చేసి ఓటమి పాలైన నాటి నుంచి ఆయన పార్టీ కార్యక్రమాలకు, నాయకత్వానికి క్రమంగా దూరం జరుగుతూ వచ్చారు. ఈ పరిణామాల మధ్య పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆయన, ఆ తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్రమైన ఆరోపణలు చేసి సంచలనం సృష్టించారు.వైసీపీతో బంధం తెంచుకున్న తర్వాత ఆయన ఏదైనా జాతీయ పార్టీలో చేరతారని లేదా మరో ప్రాంతీయ పార్టీలో కీలక పాత్ర పోషిస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే, ఆ ఊహాగానాలన్నింటికీ తెరదించుతూ, ఆయన సొంతంగానే రాజకీయ శక్తిగా ఎదిగేందుకు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఇప్పుడు కొత్త పార్టీ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు.

అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే 24 గంటల లెక్క..

అరెస్ట్ పై పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన!

అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలన్న రాజ్యాంగ నిబంధనపై సుప్రీంకోర్టు కీలక వివరణ ఇచ్చింది. పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసిన సమయం నుంచి కాకుండా.. వాస్తవంగా నిర్బంధించిన క్షణం నుంచే లెక్కించాలని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించి అదుపులోకి తీసుకున్న సమయమే ఈ గడువుకు ప్రాతిపదిక అని తేల్చిచెప్పింది.త్రిపురలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ నలుగురు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(2) ప్రకారం అరెస్టయిన వ్యక్తిని ప్రయాణానికి అవసరమైన సమయాన్ని మినహాయించి 24 గంటల్లోగా సమీప మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలి. మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా అంతకుమించి నిర్బంధంలో ఉంచడానికి వీల్లేదు. సోదాలు, స్వాధీనం ప్రక్రియ పూర్తయ్యాక పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసినప్పటి నుంచే 24 గంటల గడువు ప్రారంభమవుతుందని భావించడం చట్టవిరుద్ధమే కాకుండా రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం వ్యాఖ్యానించింది.
వాస్తవంగా నిర్బంధించిన సమయం నుంచి 24 గంటలు దాటినా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచకపోతే సంబంధిత వ్యక్తిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ గడువును లెక్కించేటప్పుడు అరెస్టు చేసిన ప్రాంతం నుంచి మేజిస్ట్రేట్ కోర్టుకు చేరుకోవడానికి పట్టే ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని స్పష్టం చేసింది.అంతేకాదు, 24 గంటల్లోగా కోర్టు ఎదుట హాజరుపరిచినంత మాత్రాన నిర్బంధం చట్టబద్ధమైనట్లు కాదని ధర్మాసనం తెలిపింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 58 ప్రకారం.. కేసు పరిస్థితులకు అనుగుణంగా నిర్బంధ సమయం సహేతుకంగా ఉండేలా దర్యాప్తు సంస్థలు చూసుకోవాలని పేర్కొంది.నిందితుడిని తమ ఎదుట హాజరుపరిచినప్పుడు అతడి స్వేచ్ఛకు భంగం కలిగించిన అసలు తేదీ, సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజ్యాంగం నిర్దేశించిన 24 గంటల గడువు పాటించారా? లేదా? అన్నది స్వతంత్రంగా పరిశీలించాలని సూచించింది. నిర్బంధం సహేతుకమైన సమయాన్ని మించిందని భావిస్తే తదుపరి రిమాండ్‌కు అనుమతి నిరాకరించే అధికారం మేజిస్ట్రేట్‌కు ఉంటుందని స్పష్టం చేసింది.

జంతర్ మంతర్ హింస.. ఎలాంటి ఫిర్యాదులూ అందలేదు

- మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకు దాదాపు ఎలాంటి ఫిర్యాదులూ అందలేదని ఆ కమిటీ గురువారం సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేసింది. తగిన ఆధారాలు లేకపోవడం వల్ల ఆ ఘటనలపై కమిటీ ప్రస్తుతానికి ఎలాంటి నిర్ధారణకు రాలేకపోతోందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ ధర్మాసనం పేర్కొంది.

“దిల్లీలో జులై 20న సీజేపీ నేతృత్వంలో ‘చలో పార్లమెంట్’ మార్చ్ సందర్భంగా చోటుచేసుకున్న హింసపై ఫిర్యాదులను ఆహ్వానిస్తూ 149 వార్తాపత్రికల్లో నోటీసులు జారీ చేశాం. అయితే, ఆన్‌లైన్‌లో గానీ, నేరుగా గానీ దాదాపు ఎటువంటి ఫిర్యాదులూ అందలేదు. అక్టోబర్ 21న సైతం మరోసారి ఫిర్యాదులను ఆహ్వానించాం” అని సుప్రీంకోర్టుకు విచారణ కమిటీ తెలియజేసింది. ఈ క్రమంలోనే జంతర్‌మంతర్ హింసకు సంబంధించిన పిటిషన్లు, వీడియోలు, ఫిర్యాదులను హైపవర్డ్ కమిటీకి బదిలీ చేయాలని సుప్రీంకోర్టు (రాబజూతీవఎవ జశీబతీ) ఆదేశించింది. అదేవిధంగా నిర్దిష్ట వ్యవధిలో మధ్యంతర నివేదికలను సమర్పించాలని కమిటీకి సూచించింది.

నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నాటి జంతర్‌మంతర్ ప్రదర్శనల్లో నిరసనకారులకు వ్యతిరేకంగా పోలీసు సిబ్బంది పెల్లెట్ గన్‌లు ప్రయోగించడం, ముందస్తు హెచ్చరికలు లేకుండా బాష్పవాయువు ప్రయోగించడం వంటి దౌర్జన్యకర, హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 18న సర్వోన్నత న్యాయస్థానం జారీచేసిన ఆదేశాల మేరకు.. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సుభాష్‌రెడ్డి సారథ్యంలో హైపవర్డ్ విచారణ కమిటీ ఏర్పాటైంది. బాధితులు సాధారణ పౌరులైనా, పోలీసు సిబ్బంది అయినా ఫిర్యాదు చేయడానికి అవకాశం కల్పించింది.

చంద్రబాబుపై కేసులు.. సీబీఐ విచారణ పిల్‌పై హైకోర్టులో వాడివేడి వాదనలు

- మొదటి పేజీ తరువాయి

తదుపరి విచారణను నవంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది.2024లో రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కొట్టి బాలగంగాధర తిలక్ ఈ పిల్ దాఖలు చేశారు. రాష్ట్రంలో అధికార మార్పిడి కారణంగా చంద్రబాబుపై నమోదైన కేసుల దర్యాప్తు నీరుగారిపోయే ప్రమాదం ఉందని, వాటిని పూర్తిగా మూసివేసే అవకాశం ఉందని పిటిషనర్ తన పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పిల్ విచారణలో ఉండగానే పలు కేసులను “వాస్తవ దోషాలు”గా (ఎఱఝిఎవం శీట టుఱష్) పరిగణించి సీఐడీ మూసివేయడాన్ని పిటిషనర్ సవాలు చేశారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూముల బదలాయింపు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ టెండర్లలో అవకతవకలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ, ఎక్సైజ్ పాలసీ నిర్ణయాలు, ఉచిత ఇసుక విధానం రూపకల్పన వంటి కీలకమైన కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరారు. దర్యాప్తు సమయంలో స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను సంబంధిత వ్యక్తులకు తిరిగి ఇవ్వకుండా విజయవాడ ఏసీబీ కోర్టును ఆదేశించాలని కోరుతూ ఒక మధ్యంతర పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు.పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది రంజిత్ వాదనలు వినిపిస్తూ, ఈ కేసుల్లో ఫిర్యాదుదారులుగా ఉన్నది ప్రభుత్వ అధికారులేనని, ప్రస్తుతం చంద్రబాబు అధికారంలో ఉండటంతో వారు కేసుల మూసివేత నివేదికలను సవాలు చేయడానికి ముందుకు రావడం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో కేసులపై స్వతంత్ర దర్యాప్తు జరిగేలా చూడాలని కోర్టు జోక్యాన్ని కోరడం తప్ప పిటిషనర్‌కు మరో మార్గం లేదని ఆయన వాదించారు. కేసు స్టేటస్ చార్ట్ ప్రకారం, ఇప్పటికే పలు కేసుల్లో సీఐడీ క్లోజర్ రిపోర్టులు దాఖలు చేయగా, వాటిని కోర్టులు ఆమోదించాయని తెలిపారు.
అసైన్డ్ భూముల కేసులో ఒక ఫిర్యాదుదారు, కేసు మూసివేతకు నిరభ్యంతర పత్రం (మీూజ) ఇవ్వాలని సీఐడీ–సిట్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపిస్తూ నిరసన పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. పరిస్థితులను బట్టి దర్యాప్తును ఆదేశించే అధికారం రాజ్యాంగబద్ధమైన కోర్టుగా హైకోర్టుకు ఉందని, నిర్దోషిగా తేలిన తర్వాత కూడా లేదా నిష్పాక్షిక విచారణ కోసం కేసును సీబీఐకి బదిలీ చేయవచ్చని వాదించారు.గత నెల విచారణ సందర్భంగా ప్రభుత్వం, సీఐడీ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ మరోసారి వాదనలు వినిపించారు. ఈ పిల్‌ను కొట్టివేయాలని కోరారు. చంద్రబాబుపై నమోదైన కేసుల్లో తగిన ఆధారాలు లభించలేదని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విజయవాడ ఏసీబీ కోర్టులో తుది నివేదికలు దాఖలు చేసిందని ఆయన తెలిపారు. ఆ నివేదికలను పరిశీలించిన ఏసీబీ కోర్టు కేసులను మూసివేయాలని ఆదేశించిందని హైకోర్టుకు వివరించారు. ఈ కేసుల మూసివేతను సవాలు చేస్తూ కొందరు వ్యక్తులు ఇప్పటికే హైకోర్టులో రివిజన్ పిటిషన్లు దాఖలు చేశారని తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో, ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో విచారించడానికి ఇక ఏమీ మిగలలేదని, కాబట్టి ఈ పిల్‌ను నిరర్థకమైనదిగా పరిగణించి కొట్టివేయాలని రోహత్గీ వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను వాయిదా వేసింది.

పోలింగ్‌తో పనేలేదు..

కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి రాజ్యసభ ఎన్నిక ఏకగ్రీవం

- మొదటి పేజీ తరువాయి

సింగ్ పూరి యూనానిమస్‌గా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి గురువారం (నవంబర్ 5) ప్రకటించారు. కేంద్ర మంత్రి ఎల్. మురుగన్ తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. మధ్యప్రదేశ్‌లో ఖాళీ అయిన రాజ్య సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. నవంబర్ 12న ఎన్నిక జరగనుండగా.. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 5 చివరి తేదీ. బీజేపీ తరుఫున కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేశారు.

బీజేపీవార్తల విశ్లేషణ

స్క్రూటినీలో సాంకేతిక లోపాల కారణంగా స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో హర్దీప్ సింగ్ పూరి ఒక్కరే పోటీలో నిలిచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి గురువారం (నవంబర్ 5) హర్దీప్ సింగ్ పూరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. పూరి అందుబాటులో లేకపోవడంతో ఆయన తరుఫున బీజేపీ మధ్యప్రదేశ్ అధ్యక్షుడు హేమంత్ ఖండేల్వాల్ అసెంబ్లీ ప్రాంగణంలో రిటర్నింగ్ ఆఫీసర్ నుంచి ఎన్నికల సర్టిఫికేట్‌ను అందుకున్నారు. 2030, ఏప్రిల్ 2 వరకు హర్దీప్ సింగ్ పూరి ఈ పదవిలో కొనసాగనున్నారు. 2026, నవంబర్?లో ఉత్తరప్రదేశ్ నుంచి పూరి రాజ్య సభ సభ్యత్వం ముగిసిన విషయం తెలిసిందే. యూపీ నుంచి బీజేపీ మరోసారి ఆయనకు టికెట్ ఇవ్వలేదు. ఈ క్రమంలోనే మధ్యప్రదేశ్ నుంచి పూరికి అవకాశం కల్పించింది. రాజ్య సభకు తిరిగి ఎన్నిక కావడంతో హర్దీప్ సింగ్ పూరి మంత్రి పదవికి ఎలాంటి ముప్పు లేదు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు..

కూటమిపై జగన్ ఫైర్

- మొదటి పేజీ తరువాయి

ఇస్తున్నారని ఆరోపించారు.

“పారదర్శకంగా ఎన్నికలు జరిగితే అడ్రస్ గల్లంతవుతుందని కూటమి నేతలు భయపడుతున్నారు. ఎన్నికలకు వెళ్లే ధైర్యం లేక ఏకంగా ఎన్నికలనే హైజాక్ చేశారు. అనేకచోట్ల నామినేషన్లు వేయకుండానే అడ్డుకున్నారు. ఒకవేళ వేసినా.. పరిశీలన పేరుతో తిరస్కరించారు. మా పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల్ని అక్రమంగా అరెస్టు చేశారు. పోలింగ్ ఏజెంట్లను బూత్‌లోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. పోలీసులతో కలిసి తెదేపా నేతలు రౌడీయిజం చేశారు. బూత్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు పెట్టాలని కోర్టు చెప్పినా అధికారులు వినిపించుకోలేదు” అని జగన్ అన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ


రంపచోడవరం, (పోలవరం జిల్లా బ్యూరో)పెన్ పవర్ నవంబర్ 5 :రంపచోడవరం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి, ఎన్నికల వ్యయ పరిశీలకులు సి. సెల్వం గురువారం మధ్యాహ్నం సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరును, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. కేంద్రంలో ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరును సమీక్షించారు.పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.



ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

గోకవరంలో గెలుపు గుర్రం ఎవరిది...?



20 స్థానాలకు నువ్వా-నేనా... ఒక్కటి-రెండు సీట్లతోనే మండల పరిషత్...?

గోకవరం పెన్ పవర్ నవంబర్ 05:-స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ గోకవరం మండలంలో ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ ముగిసినా రాజకీయవేడి మాత్రం ఇంకా తగ్గలేదు.ఎవరికి వారు తమ అభ్యర్థే గెలుస్తాడని, తమకే ఎక్కువ మెజారిటీ వస్తుందని అంచనాలు వేసుకుంటూ తలమునకలై ఉన్నారు.

మండలంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ.మా అభ్యర్థి గెలుస్తాడు అంటే మా అభ్యర్థి గెలుస్తాడు అంటూ అభిమానుల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. గెలుపు గుర్రాల కోసం బెట్టింగ్ రాయుళ్లు కూడా ఓటింగ్ సరళిని, ప్రజల నాడిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తూ భారీ స్థాయిలో పందేలు కాయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం.

కూటమిలో గందరగోళం... వైసీపీలో స్పష్టత...!

ఈఎన్నికల్లో కీలకంగా మారింది గుర్తుల గందరగోళం. అధికార తెలుగుదేశం పార్టీకి ఓటమి భయంతో మండలంలోని కొన్నిచోట్ల కూటమి అభ్యర్థులకు సీట్లు కేటాయించాల్సి వచ్చింది. దీంతో ఒక చోట ఒక గుర్తు, మరో చోట మరో గుర్తు కనిపించడంతో జడ్పీటీసీకి వేసే ఓటు విషయంలో ఓటర్లు తీవ్ర గందరగోళానికి గురైనట్లు తెలుస్తోంది. ఏం చేయాలో తెలియక ఏదో ఒకదానికి ఓటు వేశామని కొందరు చెప్పు కుంటున్నారు.దీనికి భిన్నంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండలమంతా ఒకే విధానంతో, ఒకే గుర్తుతో వెళ్లడం తో ఓటర్లకు స్పష్టత ఉంది. కొన్ని ప్రాంతాల్లో వైసీపీకి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ జరిగిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఏకగ్రీవ స్థానం... కీలక మలుపు...?

మొత్తం 20 స్థానాలకు గాను కూటమికి ఒక స్థానం ఏకగ్రీవంగా రావడం కొంత ఊపునిచ్చినా,ఆ ఏకగ్రీవ మైన వార్డులో జడ్పీటీసీకి ఓటు వేస్తారా లేదా అనే అనుమానం ఆ గ్రామంలో వ్యక్తమవుతోంది. ఏకగ్రీవ మైన వార్డుపై అధికార పార్టీ నేతలు చిన్నచూపు చూశారని, అందుకే ఆ ఓటు వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థికే పడే అవకాశం ఉందని పలువురు చర్చించు కుంటున్నారు.

బేరాల పుకార్లు.....!!!

కొన్నిచోట్ల అభ్యర్థుల స్పీడు తగ్గించడం కోసం బేరాలు జరిగాయనే పుకార్లు కూడా రేపాయి. వీటిని వైసీపీ నేతలు గట్టిగా ఖండించారు. తమ అభ్యర్థులు ఎక్కడా రాజీ పడలేదని, బరిలో నిలిచి గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మండల కేంద్రంలో హోరాహోరీ...!

మండల కేంద్రమైన గోకవరంలో వైసీపీ నాలుగు స్థానాల్లోనూ పోటీ చేయగా, కూటమి తరపున ఒకటి జనసేన, మరొకటి బీజేపీ, రెండు టీడీపీ బరిలో నిలిచాయి. ఇక్కడ మూడో ఎంపీటీసీ విభాగంలో టీడీపీ రెబల్ అభ్యర్థిగా యువకుడు ఉత్సాహవంతుడు చింతల అనిల్ కుమార్ పోటీలో ఉండటం అధికార పార్టీకి గట్టి దెబ్బ తగిలే అవకాశం లేకపోలేదని అంటున్నారు.మరో స్థానంలో వైసీపీ -టీడీపీ మధ్య నువ్వా-నేనా అంటూ ముఖాముఖి పోరు నడిచింది.

పంచాయతీ ఎన్నికలపై కన్ను...!!!

ఎంపీటీసీ టికెట్ దక్కని అసంతృప్తులు, వెంటనే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో ఇప్పటినుంచే ఆ ఎన్నికలపై దృష్టి పెట్టారని, తమ పార్టీలకు ఇష్టం లేకుండానే పనిచేశారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దీని ఫలితం వైసీపీకి కలిసి వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.ఏది ఏమైనా గోకవరం మండల పరిషత్ అధ్యక్ష స్థానం స్పష్టమైన మెజారిటీతో కాకుండా, కేవలం ఒకటి-రెండు స్థానాల తేడాతోనే ఏ పార్టీ చేజిక్కించుకున్న పెద్దగా ఆశ్చర్యమేమీ కాదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫలితం వచ్చే వరకు ఈ ఉత్కంఠ తప్పదు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచన



గంగవరం, పెన్ పవర్, నవంబర్ 5:పోలవరం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బి.ఆర్. అంబేద్కర్ గురువారం గంగవరం మండలంలోని గంగవరం,అడ్డపల్లి గ్రామల లో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని, ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించిన మౌలిక సదుపాయాలను ఆయన తనిఖీ చేశారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ర్యాంపుల ఏర్పాటు, వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణ, ఎన్నికల నియమావళి అమలు, ఓటర్లకు అందిస్తున్న సహాయ సహకారాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా కొనసాగేలా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ పర్యటనలో రంపచోడవరం సబ్ కలెక్టర్ డి. పృథ్వీరాజ్ కుమార్, గంగవరం తహసీల్దార్ సి.హెచ్. శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

గంగవరంలో ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు





- **66 శాతం పోలింగ్ నమోదు.. 33 కేంద్రాల్లో సజావుగా ఓటింగ్**
- **పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు, ఎస్పీ**

గంగవరం, పెన్ పవర్ నవంబర్ 5 :గంగవరం మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాలకు, ఒక జెడ్పీటీసీ స్థానానికి ఎన్నికలు నిర్వహించగా, ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం మండలవ్యాప్తంగా 33 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే వాతావరణం అనుకూలించడంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. మండలంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు.

సాయంత్రం 5 గంటల వరకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం మండలంలో సుమారు 66 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్రమపద్ధతిలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలవరం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బి.ఆర్. అంబేద్కర్, రంపచోడవరం సబ్ కలెక్టర్ డి. పృథ్వీరాజ్ కుమార్ మండలంలోని పెద్ద అడ్డపల్లి, గంగవరం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణను సమీక్షించారు.జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ఎన్నికల సంఘం నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.మరోవైపు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్ మండలంలోని జగ్గంపాలెం, జి.ఎం.పాలెం, నెల్లిపూడి, పెద్దగార్లపాడు, గంగవరం, మోహనాపురం తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.మొత్తంగా అధికారులు, పోలీసుల పటిష్ట పర్యవేక్షణ మధ్య గంగవరం మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుండటంతో అభ్యర్థుల్లో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది.

పోలవరం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్



- **368 పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు**
- **అన్ని కేంద్రాల్లో తొలిసారిగా పూర్తిస్థాయి వీడియోగ్రఫీ**
- **ఈ నెల 7న రంపచోడవరం, చింతూరులో ఓట్ల లెక్కింపు**
- **జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**

రంపచోడవరం, (పోలవరం జిల్లా బ్యూరో) పెన్ పవర్ నవంబర్ 5:పోలవరం జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. దినేష్ కుమార్ తెలిపారు. గురువారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలోని వెబ్‌కాస్టింగ్ నియంత్రణ కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎన్నికల పోలింగ్ సరళి, భద్రతా ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు.జిల్లాలో సాయంత్రం 5 గంటల వరకు ప్రాథమికంగా 63 శాతం పోలింగ్ నమోదైందని, సుమారు 1.40 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లందరికీ వరుస సంఖ్యలతో టోకెన్లు కేటాయించి, వారందరూ ఓటు వేసే వరకు పోలింగ్ కొనసాగించినట్లు వివరించారు. కొన్ని కేంద్రాల్లో సాయంత్రం 5 గంటల తర్వాత కూడా పోలింగ్ కొనసాగిందని, తుది గణాంకాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.జిల్లాలోని మొత్తం 368 పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగలేదని, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు చెందిన 44 పోలింగ్ కేంద్రాల్లో కూడా పటిష్ట భద్రత నడుమ పోలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం జిల్లాలో తొలిసారిగా అన్ని 368 పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి వీడియోగ్రఫీ నిర్వహించి పోలింగ్ ప్రక్రియను రికార్డు చేసినట్లు వెల్లడించారు.పోలింగ్ విధులు ముగించుకున్న సిబ్బంది రంపచోడవరం, చింతూరు రిసెప్షన్ కేంద్రాలకు చేరుకుంటున్నారని, బ్యాలెట్ పెట్టెలను రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి, తాళం వేసి సీల్ చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను కూడా వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేస్తామని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రంపచోడవరం పరిధిలోని ఎనిమిది మండలాల ఓట్ల లెక్కింపు రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, చింతూరు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల ఓట్ల లెక్కింపు చింతూరులోని ఏపీఆర్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేశామని, మొదటి విడత శిక్షణ పూర్తయిందని, రెండో విడత శిక్షణ శుక్రవారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించి పలుచోట్ల నగదును స్వాధీనం చేసుకున్నాయని తెలిపారు. జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షల చొప్పున ఎన్నికల వ్యయ పరిమితి విధించినట్లు చెప్పారు. అభ్యర్థుల ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాల ఖర్చులను పరిశీలించి వ్యయాన్ని నిర్ధారిస్తామని స్పష్టం చేశారు.తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసి ఇందుకూరుపేట వాగు, అన్నవరం వాగు తదితర ప్రాంతాల్లో రహదారులపై వరద నీరు ప్రవహించినప్పటికీ, బొలెరోలు, టాటా ఏస్ వాహనాలు, బస్సుల ద్వారా పోలింగ్ సిబ్బందిని సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు చేర్చినట్లు తెలిపారు. పోలింగ్ అనంతరం సిబ్బంది తిరుగు ప్రయాణానికి కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు.ఎన్నికల నిర్వహణకు సహకరించిన ఓటర్లు, ప్రజలు, ఎన్నికల సిబ్బంది, పోలీసు అధికారులు, మీడియా ప్రతినిధులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 7న జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పోలవరం జిల్లా ఎన్నికల పరిశీలకులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, సి. సెల్వం పాల్గొన్నారు.

బురదలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లు

వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 5: మండలంలో దేవరమడుగుల రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోనికి వెళ్లడానికి బురదలో వెళ్లవలసి వచ్చిందని ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు . గురువారం జరిగిన రెండవ సాధారణ ఎన్నికల పోలింగ్ కోసం దేవరమడుగుల పోలింగ్ కేంద్రంలో ఓటర్లు బురదలోనే నిలబడవలసి వచ్చిందని తెలిపారు. మురసు తుఫాను ప్రభావంతో బుధవారం సాయంత్రం వరకు కురిసిన భారీ వర్షాలకు పోలింగ్ కేంద్రం చుట్టుపక్కల బురదమయంగా తయారయిందని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది, ఆర్ ఓ, ఏ ఈ ఆర్ వో లు , సచివాలయం సిబ్బంది గానీ బురద లేకుండా చేయలేకపోయారనిఓటర్ లు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సిబ్బంది కనీస సౌకర్యాలు కల్పించలేకపోయారని ఓటర్లు ఆరోపిస్తున్నారు.



ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ అనంతరం భవనాలను వినియోగించాలి

కమిషనర్ రాహుల్ మీనా



రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5:ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందిన తర్వాతనే భవనాలను యజమానులు వినియోగించాలని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. గురువారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. శ్రీరామ్ నగర్, చౌడేశ్వర్ నగర్, గాదాలమ్మ రోడ్డు, సాయినగర్, ఆల్కాట్ గార్డెన్స్ పరిసర ప్రాంతాలలో పలు భవనాల ప్లాన్ లను పరిశీలించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న భవన కొలతలను తనిఖీ చేశారు. నగరంలో నిర్మిస్తున్న భవనాలు వాటి అనుమతి పొందిన ప్లాన్లకు అనుగుణంగా కడితేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ బృందం నిరంతర పరిశీలన చేపట్టి, అనధికార నిర్మాణాలను గుర్తించి తొలగించే చర్యలు కొనసాగిస్తోందన్నారు. నూతనంగా నిర్మాణం చేసే భవనాలు తగిన డ్రైనేజి సిస్టం, గ్రీనరీ ఏర్పాటు చేసుకొని, నిబంధనల మేరకు చేపట్టాలన్నారు. ప్రజలు ఎల్ఆర్ఎస్ కోసం సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, వాటికి సంబంధించిన ఐపీఎల్పీలు (ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ ప్యాటర్న్స్) ఆమోద ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఏసీపీలు కొండలరావు, సుజాత, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

న్యాయ సేవలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి



- ఉచిత న్యాయ సేవలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి
- మెజిస్ట్రేట్ ఎం. మురళి గంగాధర రావు

గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ నవంబర్ 5 :న్యాయ సేవాధికార సంస్థలు అందిస్తున్న ఉచిత న్యాయ సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మరియు ప్రథమ శ్రేణి న్యాయ మేజిస్ట్రేట్ ఎం. మురళి గంగాధర రావు అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ , న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ , అమరావతి ఆదేశాల మేరకు నవంబర్ 9న నిర్వహించనున్న న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 2 నుంచి 10వ తేదీ వరకు వారం రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ మాట్లాడుతూ సమాజంలోని బలహీన, అణగారిన వర్గాలకు న్యాయంపై అవగాహన కల్పించడం, ఆర్థికంగా వెనుకబడిన అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో న్యాయ విజ్ఞాన శిబిరాలు, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థులకు న్యాయ సేవలపై అవగాహన కల్పించడంతో పాటు కరపత్రాల ద్వారా ఉచిత న్యాయ సహాయంపై వివరించనున్నట్లు చెప్పారు.పారా లీగల్ వాలంటీర్లు, ప్యానల్ న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర భాగస్వాముల సహకారంతో వివిధ వర్గాల ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ న్యాయ సేవాధికార సంస్థలు అందిస్తున్న ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మెజిస్ట్రేట్ సూచించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్



వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.5 :మండలంలోని రేఖపల్లి,వి.ఆర్.పురం,తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను గురువారం జాయింట్ కలెక్టర్,పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీ లించేందుకు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్,చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి,సబ్ కలెక్టర్,చిత్తపులి నరేంద్ర పడాల్,పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ నిర్వహణకు చేసిన ఏర్పాట్లను,ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.పోలింగ్,ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలాచూడాలని,సంబంధిత అధికారులకు, సూచనలు చేశారు.అనంతరం వృద్ధాప్యంలో ఉన్నవృద్ధురాలునడవలేని, పరిస్థితిలో ఓటువేయడానికిరావడం తోఅదేసమయంలో పోలింగ్,కేంద్రాన్నిపరిశీలిస్తున్న,జిల్లా జాయింట్ కలెక్టర్, సూరపాటి ప్రశాంత్,కుమార్,వెంటనే వీల్స్ చైర్స్,తెప్పించి, అందులోఆ మెనుకూర్చోబెట్టి,ఎన్నికలుసిబ్బంది.సహయం తోఎన్నికలు పోలింగ్,గదిలోకి పంపించారు. ఆవృద్ధురాలు ప్రశాంతంగా ఓటువేసి,జిల్లా జాయింట్ కలెక్టర్,కు కృతజ్ఞతలుతెలిపారు. పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్,వెంటమండలతహసీల్దార్, సరస్వతి, ఎంపిడిఓ,ఇమ్మానుయేలు, సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గోకవరం మండలంలో 69% పోలింగ్

నమోదు ఓటు వేసిన పలువురు ప్రముఖులు



గోకవరం పెన్ పవర్ నవంబర్ 05:- గోకవరం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో 69% ఓటింగ్ జరిగినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన ఓటింగ్ మొదట మందకుడిగా సాగిన 11 గంటల సమయంలో కొంత పుంజుకుంది అనంతరం మూడు గంటల వరకు ఓటర్లు ఉత్సాహంగా ఓటు వేసుకున్నారు. గోకవరం తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థిని డాక్టర్ టీనా కేర్లిన్ తన స్వగృహమైన కృష్ణనుపాలను ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిని దాసరి వెంకటలక్ష్మి తన ఓటు హక్కును వెదురుపాక గ్రామంలో వినియోగించు కున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పరిషత్ అధ్యక్ష స్థానంలో నిలిచిన పాటి నాగమణి తన స్వగ్రామమైన రంప ఎర్రం పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఓటు హక్కు వినియోగించు కున్నారు. తెలుగుదేశం పార్టీ మండల పరిషత్ అభ్యర్థిని జనపరెడ్డి హిమ శైలు కొత్తపల్లిలోని ఎంపీపీ యూపీ పాఠశాల ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొత్తపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దిండి వెంకటేశ్వరరావు తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. బావాజీ పేటలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని బత్తుల జయలక్ష్మి(జయ)తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కుమార్ హాలోనేన్ తన ఓటు హక్కును కృష్ణనిపాలెం లో వినియోగించుకున్నారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు పాలూరి బోసు బాబు తన ఓటు వినియోగించు కున్నారు. మరో మాజీ జెడ్పిటిసి సభ్యులు గుల్ల ఏడుకొండలు ఇటికాయలు పల్లి గ్రామంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాజా మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు గోకవరంలోని మెయిన్ స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కడప భరత్ కుమార్ కామరాజుపేటలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.తంటికొండ ఎంపీటీసీగా పోటీపడిన బదిరెడ్డి నాగ సూర్య కళ్యాణి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని నాగ పోసి రత్నం తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. గోకవరం ఎంపీటీసీ మూడిలో స్వతంత్ర అభ్యర్థి చింతల అనిల్ కుమార్ తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. గోకవరం గ్రామ మాజీ సర్పంచ్ కులపర్తి బుజ్జి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇటికాయలపల్లి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి పీతా త్రిమూర్తులు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మండలంలో 65.02 శాతం పోలింగ్ నమోదు



వై రామవరం, పెన్ పవర్, నవంబర్5: మండలంలో సాయంత్రం ఐదు గంటల వరకు 65.02 శాతం పోలింగ్ నమోదు అయిందని రిటర్నింగ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ తెలిపారు.

చామగడ్డ ఎంపీటీసీ స్థానానికి 2,135 మంది ఓటర్లు పాల్గొనగా 64.23 శాతం నమోదయిందన్నారు. చింతలపూడి ఎంపీటీసీ స్థానానికి 1,830 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 68.44 శాతం నమోదయింది అన్నారు. అదేవిధంగా చవిటి దిబ్బలు ఎంపీటీసీ స్థానానికి 1,986 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 65.61 శాతం నమోదయింది అన్నారు. దాలిపాడు ఎంపీటీసీ స్థానంలో 1,908 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 63.01 శాతం నమోదయింది అన్నారు. మండలంలో 12,053 మంది ఓటర్లు ఉండగా 7,859 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 65.02 శాతం నమోదయిందని ఆర్వో తెలిపారు.

ఈనెల 10వ తేదీ వరకు జాతీయ న్యాయ సేవా వారోత్సవాలు



రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5:సమాజంలోని బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచితంగా, త్వరితగతిన న్యాయ సహాయం అందించాలనే లక్ష్యంతో జాతీయ న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జాతీయ న్యాయ సేవా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలకు చట్టపరమైన హక్కులు, ఉచిత న్యాయ సహాయం, వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమల్లో మహిళల హక్కులు, బాలల హక్కులు, సీనియర్ సిటిజన్ల హక్కులు, న్యాయ సేవల అధికార చట్టం-- 1987పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రాజీ పడదగిన కేసుల్లో ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో వివాదాలను త్వరితగతిన, ఉచితంగా పరిష్కరించుకునే మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. జిల్లా కోర్టు సముదాయంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. జాతీయ ఉచిత న్యాయ సహాయ హెల్ప్‌లైన్ నంబర్ 15100 ద్వారా కూడా సేవలను పొందవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ఈ జాతీయ న్యాయ సేవా వారోత్సవాలను సద్వినియోగం చేసుకొని, చట్టపరమైన హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.

జాతీయ రహదారికి గండి



జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 5; దేవరపల్లి- తల్లాడ జాతీయ రహదారి(516 డి) లక్ష్మీపురం వద్ద వరద ఉధృతికి గండి పడింది. మురుసు తుఫాను కారణంగా వాగులు వంకలు పొంగి పొర్లి ఏకంగా జాతీయ రహదారినే కోతకు గురి చేసింది. సుమారు 70 అడుగుల మేర రహదారి కోతకు గురి అయింది. బుధవారం రాత్రి నుండి జీలుగుమిల్లి జంగారెడ్డిగూడెం మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. మారుమూల గ్రామాలలో రహదారులు కొట్టుకు పోవడం సహజం అయితే ఏకంగా జాతీయ రహదారి కొట్టుకుపోవడంతో అధికారుల నిర్లక్ష్యం వల నేనని వాహనదారులు వాపోతున్నారు. ఆ గండిని పోడ్చాలంటే సుమారు నాలుగు రోజులు పైనే పట్టవచ్చని సమాచారం. మండలంలోని జీలుగుమిల్లి నుండి బర్రింకలపాడు మార్గమధ్యంలో మరోక కల్వర్టు నిర్మాణంలో ఉండగా వరద ఉధృతికి మునిగిపోయి రాకపోకలకు తీవ్రబందులు ఎదుర్కొన్నారు. అదేవిధంగా ములగలంపల్లి వద్ద ఎలుకల కాలవ, వంక వారి గూడెం వద్ద కల్వర్టులు వద్ద రహదారి కోతకు గురై రాకపోకలు స్తంభించిపోయాయి. తుఫాను ప్రభావంగా మండలంలోని పలు పంటలు తీవ్ర నష్టానికి గురి అయ్యాయి.

కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పోలింగ్ సరళిని పర్యవేక్షణ

జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్



రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5:తూర్పుగోదావరి జిల్లాలో గురువారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను బొమ్మూరులోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ పర్యవేక్షించారు.జిల్లాలో ఎన్నికలు జరుగుతున్న 20 మండలాల్లోని సున్ని తమైన, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలతో పాటు ప్రత్యేకంగా గుర్తించిన ఇతర పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతున్న తీరును సమీక్షిస్తూ, ఆయా కేంద్రాల్లో నమోదైన ఓట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి రెండు గంటలకు ఒకసారి అన్ని మండలాల వారీగా పోలింగ్ శాతం, నమోదైన ఓట్ల వివరాలను సేకరిస్తూ, పోలింగ్ సరళిని నిరంతరం సమీక్షించినట్లు జాయింట్ కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి మక్సుద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు



తాడేపల్లిగూడెం,పెన్ పవర్ నవంబర్ 5, తాడేపల్లిగూడెం మండలంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల వ్యయ పరిశీలకులు మహమ్మద్ అబ్దుల్ రాహుఫ్ షేక్ చెప్పారు. గురువారం తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి, వెంకట్రామన్న గూడెం గ్రామాలలో ఎన్నికల బూత్ లను ఎన్నికల సిబ్బంది పనితీరును, ఓటింగ్ విధానం ఆయన పరిశీలించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా లేదా ? పరిశీలించారు. శాంతి భద్రతలకు భంగంకలక్కుండా కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య ఎన్నికలు సజావుగా జరిగినట్లు ఆయన చెప్పారు. ఎలక్షన్ బూతులలో వెబ్ కాస్టింగ్ విధానాన్ని ఆయన పరిశీలించారు. ఎలక్షన్స్ లో స్వచ్ఛందంగా వాలంటరీ సర్వీసు చేస్తున్న స్టూడెంట్స్ ను ఆయన ఈ సందర్భంలో అభినందించారు. ఎన్నికల పరిశీలకుల కూడా రిటర్నింగ్ అధికారి ఏవి. సూరిబాబు ఎంపీడీవో వి చంద్రశేఖర్, ఉండి డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ రాజు, రిటైర్డ్ ఎ.వి.ఎస్ టి. నాగేశ్వరరావు , తదితర ఎన్నికల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు మహమ్మద్ అబ్దుల్ రహుఫ్ షేక్
- ఆదికవి నన్నయ వర్సిటీలో ఏర్పాట్ల పరిశీలన



తాడేపల్లిగూడెం.పెన్ పవర్. నవంబర్ 05.ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలను నిశితంగా పరిశీలించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు మహమ్మద్ అబ్దుల్ రహుఫ్ షేక్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 7వ తేదీ శనివారం ఉదయం 7:00 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. తాడేపల్లిగూడెం డివిజన్ పరిధిలోని పెంటపాడు, అత్తిలి, తణుకు, ఇరగవరం, తాడేపల్లిగూడెం మండలాలకు సంబంధించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ఇక్కడ జరుగుతుందని పేర్కొన్నారు.ఓట్ల లెక్కింపు కోసం మొత్తం 22 టేబుళ్లను సిద్ధం చేశామని, ఇందులో 11 టేబుళ్లు ఎంపీటీసీలకు, మరో 11 టేబుళ్లు జెడ్పీటీసీలకు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్‌తో పాటు ముగ్గురు సహాయక సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. ప్రారంభంలో ఇనిషియల్ కౌంటింగ్ పూర్తి చేసి, 25 ఓట్ల చొప్పున కట్టలు కట్టిన అనంతరం తుది లెక్కింపు చేపడతామని వివరించారు.ఎటువంటి సాంకేతిక లోపాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల నిబంధనల ప్రకారం సిబ్బందికి ఇప్పటికే పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు నో


చెబుదాం - గుడ్డ సంచులనే వాడుదాం.



తాడేపల్లిగూడెం. పెన్ పవర్. నవంబర్ 05.తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎం. యేసు బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా “సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు నో చెబుదాం” అనే బ్యానర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులను వినియోగించాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని వ్యాపారస్తులు, ప్రజలు అందరూ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా గుడ్డ సంచులను వాడాలని కోరారు. ప్లాస్టిక్ రహిత తాడేపల్లిగూడెం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా అధికారులు గుడ్డ సంచులను ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ఎం.యేసు బాబు, అసిస్టెంట్ కమిషనర్ ఎం. భవాని బాబు, మేనేజర్ ఎం.వి. నాగరాజు, టి.పి.ఓ వి. జగదీష్ రావు, ఏ.ఈ టి. హరీష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. అశోక్, ఏ.ఎస్.ఓ ఎన్. రజని, సానిటరీ సూపర్వైజర్- ఎం. సోమేశ్వరరావు వీరితో పాటు మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

గోకవరం మండలంలో 69% పోలింగ్ నమోదు ఓటు వేసిన పలువురు ప్రముఖులు



గోకవరం పెన్ పవర్ నవంబర్ 05:- గోకవరం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో 69% ఓటింగ్ జరిగినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన ఓటింగ్ మొదట మందకుడిగా సాగిన 11 గంటల సమయంలో కొంత పుంజుకుంది అనంతరం మూడు గంటల వరకు ఓటర్లు ఉత్సాహంగా ఓటు వేసుకున్నారు. గోకవరం తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థిని డాక్టర్ టీనా కేర్లిన్ తన స్వగృహమైన కృష్ణనిపాలెం లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిని దాసరి వెంకటలక్ష్మి తన ఓటు హక్కును వెదురుపాక గ్రామంలో వినియోగించు కున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పరిషత్ అధ్యక్ష స్థానంలో నిలిచిన పాటి నాగమణి తన స్వగ్రామమైన రంప ఎర్రం పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఓటు హక్కు వినియోగించు కున్నారు. తెలుగుదేశం పార్టీ మండల పరిషత్ అభ్యర్థిని జనపరెడ్డి హిమ శైలు కొత్తపల్లిలోని ఎంపీపీ యూపీ పాఠశాల ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొత్తపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దిండి వెంకటేశ్వరరావు తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. బావాజీ పేటలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని బత్తుల జయలక్ష్మి(జయ)తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కుమార్ హోలోనేన్ తన ఓటు హక్కును కృష్ణనిపాలెం లో వినియోగించుకున్నారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు పాలూరి బోసు బాబు తన ఓటు వినియోగించు కున్నారు. మరో మాజీ జెడ్పిటిసి సభ్యులు గుల్ల ఏడుకొండలు ఇటికాయలు పల్లి గ్రామంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాజా మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు గోకవరంలోని మెయిన్ స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడపా భరత్ కుమార్ కామరాజుపేటలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.తంటికొండ ఎంపీటీసీగా పోటీపడిన బదిరెడ్డి నాగ సూర్య కళ్యాణి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని నాగ పోసి రత్నం తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.గోకవరం ఎంపీటీసీ మూడిలో స్వతంత్ర అభ్యర్థి చింతల అనిల్ కుమార్ తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. గోకవరం గ్రామ మాజీ సర్పంచ్ పులపర్తి బుజ్జి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇటికాయలపల్లి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి గుత్తుత్తి త్రిమూర్తులు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.రంప ఎర్రం పాలెం 1 లో వైస్సార్సీపీ అభ్యర్థిని అల్లాడి రత్న మాధురి, టీడీపీ అభ్యర్థి గుడిశే శేషయ్య తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు.రంప ఎర్రం పాలెం2 లో టీడీపీ అభ్యర్థి సత్యం వెంకటేశ్వరరావు తన ఓటు హక్కు వినియోగించు కున్నారు.

మానవత్వం చాటుకున్న ఖాకీ: నడవలేని వృద్ధురాలిని ఎత్తుకుని ఓటు వేయించిన కానిస్టేబుల్.



తాడేపల్లిగూడెం.పెన్ పవర్. నవంబర్ 05:ఎన్నికల బందోబస్తు విధుల్లో ఉన్న ఓ పోలీస్ కానిస్టేబుల్ తన సేవా గుణంతో మానవత్వాన్ని చాటుకున్నారు.బంగారుగూడెం పోలింగ్ కేంద్రం వద్ద గురువారం కానిస్టేబుల్ శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్నారు.ఆ సమయంలో ఓ వృద్ధురాలు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చారు. అయితే, వయోభారం కారణంగా ఆమె కనీసం నడవలేని స్థితిలో ఉండటాన్ని శ్రీనివాస్ గమనించారు. వెంటనే స్పందించిన ఆయన, ఏమాత్రం సంకోచించకుండా కన్నబిడ్డలా ఆమెను తన చేతులపై ఎత్తుకుని పోలింగ్ కేంద్రం లోపలికి తీసుకెళ్లారు. ఆమె ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటు వేసేందుకు పూర్తిగా సహకరించారు. పోలీస్ కానిస్టేబుల్ చూపిన ఈ మానవతా దృక్పథాన్ని చూసి అక్కడున్న ప్రజలు, అధికారులు శభాష్ పోలీస్.. మానవత్వం చాటుకున్న ఖాకీ అంటూ ప్రశంసలు కురిపించారు. తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గతంలోనూ పలు అనాథ శవాలకు స్వయంగా అంత్యక్రియలు నిర్వహించి తన సేవా నిరతిని చాటుకున్నారు. విధి నిర్వహణతో పాటు సమాజ సేవలోనూ నిరంతరం ముందుండే ఆయనను స్థానికులు ఘనంగా కొనియాడుతున్నారు.

కూటమిలో కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు



ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు

రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5:కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యతే విజయానికి పునాది అని రాబోయే ఎన్నికల్లో సమష్టి కృషితో విజయం సాధిద్దామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక హోటల్ లో కూటమి నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు చూపిన పోరాట పటిమ గానే 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయాలు నాయకుల కార్యకర్తల శ్రమకు నిదర్శనమన్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారిని విస్మరించది లేదని స్పష్టం చేశారు. సామాజిక సమీకరణాలు, ప్రజాభిప్రాయం ఆధారంగా అవకాశాలకు కృషి చేస్తానని తెలిపారు. అన్ని పార్టీల నాయకులతో చర్చించి ముందుకు వెళ్తామన్నారు. కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ప్రజాభిప్రాయం, సామాజిక వర్గాల సమీకరణాలు, రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

రాజకీయాల్లో సహనం ముఖ్యమని, అవకాశాలు రాకపోయినా నిరుత్సాహపడకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ కూటమి ఐక్యతకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి కూటమి అభ్యర్థుల విజయమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి ఘనవిజయం పై హర్షం



జనసేన అర్బన్ ఇన్‌చార్జి అనుశ్రీ

రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5:స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు సాధించిన ఘనవిజయం ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై ఉన్న ఆదరణకు నిదర్శనమని జనసేన అర్బన్ ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ నాయక త్వంలో 2 మేయర్ స్థానాలు, 15 మున్సిపల్ చైర్మన్ స్థానాలు, 3 నగర పంచాయతీల్లో విజయం సాధించడం అభినందనీ యమన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులకు ప్రజలు పట్టం కట్టారన్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే తమ సత్తా చూపిస్తామని చెప్పిన వైసీపీ నేతలకు ఈ ఫలితాలు గట్టి సమాధానమన్నారు. ప్రజాతీర్పును వైసీపీ గౌరవించాలని హితవు పలికారు. రానున్న నగర మున్సిపల్ ఎన్నికల్లోనూ కూటమి క్లీన్‌స్వీప్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా నాయకు రాలు గంట స్వరూప దేవి, ప్రియ సౌజన్య, ప్రసాద్, గెడ్డం నాగరాజు, గుత్తుల సత్యనారాయణ నల్లంశెట్టి వీరబాబు, విన్న వాసు, గౌతమీ, జనసేన నాయకులు చైతన్య, దూడల శ్రీను, రామకృష్ణ, సింహాద్రి, కనుమూరి పరమేష్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్‌కు అంతర్జాతీయ గుర్తింపు



రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5:నగరం లోని(కిమ్స్) బొల్లినేని హాస్పిటల్ చీఫ్ కార్డియాలజిస్ట్ డా. ఎన్. ఎస్. రామరాజు, జపాన్‌లోని కోబేలో అక్టోబర్ 29 నుంచి 31 వరకు జరిగిన ప్రతిష్ఠాత్మక కాంప్లెక్స్ కార్డియోవాస్కులర్ థెరప్యూటిక్స్ – 2026 సదస్సులో “కాల్సిఫిక్ కాంప్లెక్స్ కరోనరీ ఇంటర్వెన్షన్స్” సెషన్‌కు అంతర్జాతీయ ఫ్యాకల్టీగా, న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.ఇంట పోలింగ్ శాతం రాలేదు నీకు ఎలక్షన్స్ ఎంపీటీసీ జడ్పిటిసి అనపర్తి జగ్గంపేట మండపేట రామచంద్రపురం అర్థమైందాఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రంగంలో ఆయనకున్న వైద్య నైపుణ్యానికి, చేసిన సేవలకు ఆహ్వానించారు. నగరంలో అత్యాధునిక గుండె వైద్య సేవలకు, వైద్య కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును తెచ్చింది.అంతర్జాతీయ వైద్య వేదికపై నగరానికి ప్రాతినిధ్యం వహించడం పట్ల డాక్టర్ రామరాజు హర్షం వ్యక్తం చేశారు

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పై పృథ్వి యాదవ్



వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 5: మండలంలో ఉన్న 13 పోలింగ్ కేంద్రాలను వై. రామవరం ఎస్పై పృథ్వి యాదవ్ సందర్శించారు.

మండలంలో దేవరమడుగుల పోలింగ్ కేంద్రంలో చిన్నపాటి ఘర్షణ జరగగా సర్ది చెప్పినట్లు తెలిసింది. అదేవిధంగా మండలంలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగిందని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఎస్పై పృథ్వి తెలిపారు.

పలు మండలాల్లో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ప్రశాంతమైన పోలింగ్‌కు సహకరించిన ప్రజలకు పోలీస్ శాఖ కృతజ్ఞతలు



రంపచోడవరం, (పోలవరం జిల్లా బ్యూరో) పెన్ పవర్ నవంబర్ 5 :పోలవరం జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి ఐపీఎస్ అడ్డతీగల, రాజమ్మంగి, వై. రామవరం, గంగవరం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా కలెక్టర్ తో కలిసి పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సిబ్బందికి పోలీసులు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రాకపోకలు, క్యూ లైన్ల నిర్వహణ, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, అనధికార వ్యక్తుల ప్రవేశ నియంత్రణపై పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటిస్తూ పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, సజావుగా ముగియడంతో జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు, ఓటర్లకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ఎన్నికల అధికారులకు, వివిధ శాఖల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపింది.ప్రజలు సంయమనం పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం అభినందనీయమని పోలీస్ శాఖ పేర్కొంది. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత కల్పిస్తూ నిరంతర పర్యవేక్షణతో అంకితభావంతో విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించింది.ప్రజల సహకారం, ఎన్నికల అధికారుల సమన్వయం, పోలీసుల సమర్థవంతమైన విధుల నిర్వహణతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలవరం జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని వెల్లడించింది.

వి.ఆర్.పురం మండలంలో 74.1శాతం పోలింగ్ నమోదు



వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.5: మండలంలోని నిర్వహించిన జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.మండలంలోని మొత్తం24 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమై, మొత్తం 20,318 మంది ఓటర్లకు గాను15,065 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.దీంతో మండలవ్యాప్తంగా 74.1శాతం పోలింగ్ నమోదైంది.మొత్తం ఓటర్లలో 9,696 మంది పురుష ఓటర్లు ఉండగా, వారిలో 7,304 మంది ఓటు వేశారు.దీంతో పురుషుల పోలింగ్ శాతం 75.3గా నమోదైంది.అదేవిధంగా 10,617 మంది మహిళా ఓటర్లకు గాను7,761 మంది ఓటు హక్కును వినియోగించుకోగా,మహిళల పోలింగ్ శాతం 73.1గా నమోదైంది.మండలవ్యాప్తంగా మహిళల కంటే పురుషుల ఓటింగ్ శాతం స్వల్పంగా అధికంగా నమోదైంది. మూడు ప్రధాన రాజకీయ పార్టీలు పోటీలో ఉండటంతో ఎన్నికల ఫలితాలపై ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు,కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది.ఓటర్లు ఎవరికి పట్టం కట్టారన్నది.ఫలితాల వెల్లడి అనంతరం తేలనుంది.వేచిచూద్దా?

ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు



కుక్కునూర్ ,పెన్ పవర్ నవంబర్ 5, కుక్కునూర్ మండలంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల తాసిల్దార్ చెప్పారు. గురువారం మండలంలో ఉన్నా కొన్ని గ్రామాలలో ఎన్నికల బూత్ లను ఎన్నికల సిబ్బంది పనితీరును, ఓటింగ్ విధానం ఆయన పరిశీలించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా లేదా ? పరిశీలించారు. శాంతి భద్రతలకు భంగంకలక్కుండా కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య ఎన్నికలు సజావుగా జరిగినట్లు ఆయన చెప్పారు. ఎలక్షన్ బూతులలో వెబ్ కాస్టింగ్ విధానాన్ని ఆయన పరిశీలించారు. ఎలక్షన్స్ లో స్వచ్ఛందంగా వాలంటరీ సర్వీసు చేస్తున్న స్టూడెంట్స్ ను ఆయన ఈ సందర్భంలో అభినందించారు.

రూరల్ నియోజక వర్గంలో ప్రశాంతంగా పోలింగ్



రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5:రాజమహేంద్రవరం రూరల్ నియోజవర్గంలో కొంతమూరు గ్రామంలోను , కడియం మండలంలో గురువారం జరిగిన రెండో విడత సాధారణ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. కోలమూరు పంచాయతీలో కొంతమురు గ్రామంలో ఈ.ఏ.ఆర్. ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాలలోనూ పోలింగ్ బూతులు ఏర్పాటు చేసారు. కడియం మండలం లోని పలు గ్రామాల్లో లోను మండల ప్రజా పరిషత్ పాఠశాలల్లోను పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. పతి పోలింగ్ బూత్ వద్ద వంద అడుగుల దూరంలో పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ విధించారు. రూరల్ మండలంలో కోలమూరు పంచాయతీలో ఒక ఎంపీపీ ఒక జడ్పిటిసి స్థానాలకు, రెండు ఎంపీటీసీ స్థానాలకు మధ్యాహ్నం మూడు గంటలకు 57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. కడియం మండలంలో 18 ఎంపీటీసీ స్థానాలకు, ఎంపీపీ , జడ్పిటిసి స్థానాలకు మధ్యాహ్నం నాలుగు గంటలకు 55 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.ఈ మండలాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పోలీసు రెవెన్యూ అధికారులు పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను, ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆయా పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు ఓటర్ స్లిప్పులు అందించారు. రెండు మండలాల్లోనూ రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వైసీపీ నాయకులు పోలింగ్ సరళీ ని పర్యవేక్షించారు.

కొవ్వూరు మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు



73.91 శాతం పోలింగ్ నమోదు

నవంబర్ 7న ఓట్ల లెక్కింపు

కొవ్వూరు, పెన్ పవర్, నవంబర్ 5:కొవ్వూరు మండల పరిధిలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ముగిసింది. మండల వ్యాప్తంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అధికారుల అధికారిక లెక్కల ప్రకారం ఈ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా మొత్తం 73.91 శాతం భారీ పోలింగ్ నమోదయింది. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేసేలా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు. వృద్ధులు, మహిళలు, యువతీ యువకులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొని తమ ప్రజాస్వామ్య హక్కును చాటుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించగా, ఎన్నికల ప్రక్రియను ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను అధికారులు భద్రతా నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను నవంబర్ 7వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి చేపట్టనున్నారు. లెక్కింపు పూర్తయిన వెంటనే అభ్యర్థుల విజయాలను అధికారికంగా ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా, భారీ శాతంతో ముగియడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి, సహకరించిన మండల ప్రజలకు, పోలీసు యంత్రాంగానికి అధికారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జర్నలిస్టులకు రక్షణ చట్టాలు తేవాలి



ఏపిడబ్ల్యూ జెఎఫ్ వార్షికోత్సవ సభలో డిమాండ్

రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5, రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మాధ్యమాల్లో పనిచేసే జర్నలిస్టులకు రక్షణ చట్టాలు అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబెడ్కర్ భవన్ లో ఏ పి డబ్ల్యూ జె ఎఫ్ 19వ వార్షికోత్సవం సందర్భంగా నగర ప్రముఖులు, జర్నలిస్టులు, న్యాయవాదులు వివిధ రంగాలలోని ప్రముఖులు పాల్గొన్నారు. ఏ పి డబ్ల్యూ జె ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వెలుగూరి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులను అరికట్టాలని, దాడులతోనో బెదిరింపులతోనో వార్తలను అణచివేయలేరని స్పష్టం చేశారు. మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ పి డబ్ల్యూ జె ఎఫ్ సలహాదారు వరదా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పోతుల వెంకటేష్, మేడా శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ శైలేంద్ర, దాలిపర్తి వేమన, బాలేపల్లి మురళీధర్, దేశిరెడ్డి బలరామ నాయుడు, న్యాయవాది తాడేపల్లి విజయకుమార్, స్వర్ణంద్రా గుబ్బల రాంబాబు, సైకాలజిస్ట్ నాగిరెడ్డి, కొయ్యాన కుమారి, మానవతా ఫౌండర్ బూరగడ్డ మురళి, సుబ్బారావు, ఆకుల విజయభారతి, గెడ్డం డేవిడ్ నెల్సన్ బాబు జర్నలిస్టులు విశాలాక్షి, ప్రసాద్, చంటి తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

- 71.96 శాతం పోలింగ్ నమోదు
- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు



తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 5:తాళ్ళపూడి మండల పరిధిలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ముగిసింది. మండల వ్యాప్తంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అధికారుల అధికారిక లెక్కల ప్రకారం ఈ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా మొత్తం 71.96 శాతం భారీ పోలింగ్ నమోదయింది. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేసేలా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు. వృద్ధులు, మహిళలు, యువతీ యువకులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొని తమ ప్రజాస్వామ్య హక్కును చాటుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించగా, ఎన్నికల ప్రక్రియను ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను అధికారులు భద్రతా నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను నవంబర్ 7వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి చేపట్టనున్నారు. లెక్కింపు పూర్తయిన వెంటనే అభ్యర్థుల విజయాలను అధికారికంగా ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా, భారీ శాతంతో ముగియడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి, సహకరించిన మండల ప్రజలకు, పోలీసు యంత్రాంగానికి అధికారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ం

రిజిస్ట్రేషన్ లేని అంకిత హాస్పిటల్ యాజ మాన్యానికి నోటీస్



రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 5:రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న అంకిత హాస్పిటల్ బ్రాంచి గుర్తింపు యాజమాన్యానికి గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నోటీసులు జారీ చేసారు. డి ఎం ఎచ్ ఓ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించిన సందర్భంగా అంకిత ప్రైవేట్ హాస్పిటల్ ను సందర్శించారు. ఈ తనిఖీలో అంకిత హాస్పిటల్ యాజమాన్యం రిజిస్ట్రేషన్ లేకుండా ఒక బ్రాంచ్ ని నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. సంబంధిత బ్రాంచికి ఏ పీ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిషన్ మెంట్స్ (రిజిస్ట్రేషన్, లైసెన్సింగ్) చట్టం ప్రకారం చెల్లుబాటయ్యే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లేదని తనిఖీ బృందం నిర్ధారించింది. దీనితో వెంటనే అంకిత హాస్పిటల్ యాజమా న్యానికి నోటీసులు జారీ చేసి రిజిస్ట్రేషన్ పొందే వరకు ఆ బ్రాంచ్ లో వైద్య సేవలు నిలిపివేయాలని ఆదేశించారు. 7 రోజుల్లోగా లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు.ం ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పి. కోమల మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని, రోగులు భద్రత, నాణ్యమైన వైద్య సేవల కోసం జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

వాకర్స్ యోగా క్లబ్ ఆధ్వర్యంలో కందుకూరి రాజ్యలక్ష్మి జయంతి



రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్5:వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఆనందా గార్డెన్స్‌లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన గురువారం యుగపు రుషుడు, సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం సతీమణి కందుకూరి రాజ్యలక్ష్మి జయంతి ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్లు కాసా జయప్రద, కాసా ప్రభాకర్, బి.అనూరాధ హాజర య్యారు. కందుకూరి రాజ్యలక్ష్మి చేసిన సామాజిక సేవలను, వీరేశలింగం పంతులు చేసిన సంస్కరణోద్యమాలకు ఆమె తోడ్పాటును ముఖ్య అతిథి డాక్టర్ కె.జయప్రద వివరించారు. అతిథులు మాట్లాడుతూ క్లబ్ సేవలను కొనియాడుతూ తమ సహాయ సహకారాలను అందిస్తామన్నారు. అనంతరం వృద్ధులకు రూ. 500 రూపాయల చొప్పున 84 మందికి రూ.42 వేలను అందచేసారు. కె.సుష్మ తన కుమారుడు కె.షణ్ముఖ లక్ష్మీ నారాయణ పుట్టిన రోజు సందర్భంగా 100 మంది వృద్ధులకు అల్పాహా రంతోపాటు వృద్ధాప్య పింఛన్ల పంపిణీ చేసారు. ముఖ్య అతిథులకు క్లబ్ సభ్యులు సత్కారం చేసారు. ఈ కార్యక్రమం లో క్లబ్ ఫౌండర్ పామర్తి గోపాలరావు, సెక్రటరీ గుబ్బల గంగాభవానీ, గీతా విజయలక్ష్మి, ప్రసన్న, లంకె శ్రీదేవి, మొగల్తూరు దుర్గ, శీలం రామకృష్ణ, ఉప్పులూరి కాశీ విశ్వనాధం, ఆదిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

లోవ తలుపులమ్మ ఆలయంలో ఎస్కలేటర్ పనుల పరిశీలన

భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై దేవదాయ శాఖ ప్రత్యేక దృష్టి



పెన్ పవర్ బ్యూరో కాకినాడ (లోవ) నవంబరు 05: కాకినాడ జిల్లా తుని మండలం లోవ గ్రామంలో కొలువై ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న ఎస్కలేటర్ నిర్మాణ పనులను దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఎస్కలేటర్ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పి. విశ్వనాథ రాజు, సహాయ ఇంజనీరు ఎస్.వి. రమణ పనుల వివరాలను కమిషనర్‌కు వివరించారు.

అనంతరం పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శన ఏర్పాట్లు కల్పించే దిశగా చేపడుతున్న ఈ పనులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఈ పరిశీలనలో అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి నల్ల చక్రధరరావు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌కు స్వస్తి.. జ్యూట్ సంచులతో పర్యావరణ పరిరక్షణ!

రైతు బజారులో ఆదిత్య విద్యార్థుల అవగాహన రైతులు, కొనుగోలుదారులు, పాఠశాల విద్యార్థులకు జ్యూట్ సంచుల పంపిణీ



గండేపల్లి పెన్ పవర్(సూరంపాలెం) నవంబరు 05: పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత అలవాట్లను ప్రజల్లో పెంపొందించేందుకు సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతు బజారులో రైతులకు, కొనుగోలుదారులకు, పాఠశాల విద్యార్థులకు పునర్వినియోగించదగిన జనపనార సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ సంచుల వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాలను వివరించారు. నిత్యావసర వస్తువుల కొనుగోలు సమయంలో ప్లాస్టిక్ సంచులకు బదులుగా జనపనార సంచులను ఉపయోగించడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు జనపనార సంచుల వినియోగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర జీవన విధానం ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల విద్యార్థులు సైతం ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు -- 2026 లక్ష్యాలకు అనుగుణంగా పర్యావరణహిత అలవాట్లను ప్రోత్సహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, సమాజంలో పర్యావరణ బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ప్లాస్టిక్‌కు దూరంగా ఉందాం.. జనపనార సంచులను ఉపయోగిద్దాం.. పర్యావరణహిత భవిష్యత్తుకు బాటలు వేద్దాం అనే నినాదంతో ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐ.వి. వీరాంజనేయులు, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డి. సత్యనారాయణ, జాతీయ సేవా పథకం స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో ప్రశాంతంగా పోలింగ్

66.5శాతం పోలింగ్ నమోదు



జగ్గంపేట, పెన్ పవర్, నవంబరు 5: జగ్గంపేట మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 67202 మంది ఓటర్లు ఉండగా 44659మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు 22457, పురుషులు 22202 మంది ఓటు వేయగా 66.5శాతం పోలింగ్ నమో దైందని మండల రిటర్నింగ్ అధికారి వి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో ఎవివిఎస్ చంద్రశేఖర్ తెలిపారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్ లేక వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడ్డారు. జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నెహ్రూ ఓటింగ్ సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. మండలంలో పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల తీరును కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పరిశీలించారు. జగ్గంపేటలో 102 సంవత్సరాల వయస్సు గల వృద్ధుడు గారపాటి వెంకన్న బాధ్యతగా తమ ఓటు వేశారు. జగ్గంపేట మండలంలోని కాట్రావులపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను కాకినాడ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియతో కలిసి పరిశీలించారు. జగ్గంపేట మండలంలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు, ఎస్ఐ టి.రఘునాధరావు తమ సిబ్బందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బ్రేక్ ఫెయిలై మధ్యలోనే నిలిచిన బ్యాలెట్ బాక్సుల బస్సు

చేరుకుంపాలెం వద్ద ఘటన.. మరో బస్సు కోసం ఎదురుచూసిన ఎన్నికల సిబ్బంది



గంగవరం/రాజవొమ్మంగి, పెన్ పవర్, నవంబర్ 5:రాజవొమ్మంగి మండలం నుంచి బ్యాలెట్ బాక్సులను రంపచోడవరం తరలిస్తున్న ఆర్టీసీ బస్సు మార్గమధ్యలో బ్రేకులు ఫెయిల్ కావడంతో నిలిచిపోయింది. గురువారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈ ఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే.. రాజవొమ్మంగి మండలం రూట్ నంబర్ 6 పరిధిలోని ఎనిమిది పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను ఎన్నికల సిబ్బంది ఆర్టీసీ బస్సులో రంపచోడవరం తరలిస్తున్నారు. ఈ క్రమంలో బస్సు కొంతదూరం ప్రయాణించిన అనంతరం చేరుకుంపాలెం సమీపంలో అకస్మాత్తుగా బ్రేకులు ఫెయిల్ కావడంతో ముందుకు వెళ్లలేక నిలిచిపోయింది.

అనూహ్యంగా బస్సు నిలిచిపోవడంతో అందులో ఉన్న ఎన్నికల సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. బ్యాలెట్ బాక్సుల తరలింపులో అంతరాయం ఏర్పడటంతో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించారు. రంపచోడవరం నుంచి మరో బస్సు వచ్చే వరకు అక్కడే వేచి ఉండాలని ఏఆర్వో శ్రీరామమూర్తి ఎన్నికల సిబ్బందికి తెలిపినట్లు సమాచారం. మరో బస్సు వచ్చిన అనంతరం బ్యాలెట్ బాక్సులను రంపచోడవరం తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టనున్నారు.

కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న కాజులూరు జనసేన జడ్పీటీసీ అభ్యర్థిని కూటి శేషారత్నం



కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 5:రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన జడ్పీటీసీ అభ్యర్థిని కూటి శేషారత్నం తన కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సమేతంగా ఓటు వేసిన అనంతరం ఆమె ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాజులూరు, గంగవరం, రామచంద్రపురం రూరల్ మండలాల్లో ఎన్డీఏ కూటమి నాయకులు విస్తృతంగా పర్యటించి వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి శేషారావు, ఏఎంసీ చైర్మన్ అక్కల అశ్వంత్ రాయ్, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, బీజేపీ ఇన్‌ఛార్జి సలాది శేఖర్ తదితరులు ఆయా మండలాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నిర్వహణ తీరును, ఓటర్ల భాగస్వామ్యాన్ని గమనించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు అందించిన మద్దతు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ తమ అభ్యర్థుల విజయంపై ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాయని తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం, నాయకులు, కార్యకర్తల ఐక్యతతో ఎన్నికల ప్రక్రియలో సమష్టిగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ పర్యటనలో కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిర్లంపూడి మండలంలో పోలింగ్ ప్రశాంతం,65.53 శాతం పోలింగ్.

-39802 మంది ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు.



కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్,05: కిర్లంపూడి మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 60 వేల 739 మంది ఓటర్లు ఉండగా వారిలో 39వేల 802 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. 39,802 మంది ఓటర్లలో పురుషులు 20, వేల 283 మంది, మహిళలు 19 వేల 519 ఓటు హక్కు సద్వినిచేసుకున్నారు.మండలంలో 21 ఎంపీటీసీ స్థానాలకు ముక్కొల్లు ఎంపిటిసి ఏకగ్రీవం అయింది. మిగిలిన 20 స్థానాలకు ఎన్నికల నిర్వహించగా 65.53% పోలింగ్ నిర్వహించినట్లు ఎంపీడీఓ బాయిశెట్టి హరికృష్ణ తెలిపారు. ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కిర్లంపూడి ఎస్సై జి సతీష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.మాజీ మంత్రి జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం కుటుంబ సమేతంగా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు మండల కేంద్రమైన కిర్లంపూడిలోను తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టిడిపి జెడ్పిటిసి అభ్యర్థి తోట రవి వీరవరం లోను, వైయస్సార్ కాంగ్రెస్ జడ్పిటిసి అభ్యర్థి పాతంశెట్టి సూర్యచంద్ర,సతీమణి పాటంశెట్టి వెంకట శ్రీదేవి బూరుగుపూడి గ్రామంలోను తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గండేపల్లిలో 70.49 శాతం పోలింగ్ నమోదు



సాయంత్రం 5 గంటల సమయానికి 32,501 మంది ఓటు హక్కు వినియోగం

మహిళా ఓటర్లే అధికం.. ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ

గండేపల్లి, పెన్ పవర్, నవంబరు 05: కాకినాడ జిల్లా గండేపల్లి మండలంలో నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. గురువారం సాయంత్రం 5 గంటల సమయానికి మండలవ్యాప్తంగా మొత్తం 70.49 శాతం పోలింగ్ నమోదైంది.

మండలంలో మొత్తం 46,106 మంది ఓటర్లు ఉండగా, వారిలో 32,501 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 16,196 మంది పురుషులు, 16,305 మంది మహిళలు ఓటు వేశారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు 109 మంది అధికంగా ఓటింగ్‌లో పాల్గొనడం విశేషం. మొత్తంగా మండలంలో 70.49 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మండల పరిషత్ o1

ఏలేశ్వరం మండలంలో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంతం.

37492 ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకున్న 25159 మంది ఓటర్లు.

మండలంలో పోలింగ్ 67.10 శాతం.



ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 5: రాష్ట్ర ఎన్నికల కమిషన్ మండలంలో నిర్వహించిన రెండవ సాధారణ పరిషత్ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి.ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం ఐదు గంటల ముగిసాయి. మండలంలో 12 గ్రామాలకు గాను 46 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 37492 కాగా పోలింగ్ ముగిసే సమయానికి 25159 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

67.10 శాతం పోలైనట్లు వెల్లడించారు. మండలంలో ఓటర్లు 18, 503 పురుషులు,18,989 మంది స్త్రీలు ఉన్నారు.స్త్రీల కంటే పురుషులే తమ ఓటు హక్కును వినియోగించు కోవడంలో ముందున్నారు. వీరిలో మహిళలు 12508, పురుషులు12651 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బ్యాలెట్ బాక్స్ లను పెద్దాపురంలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూముకు తరలించి నట్లు ఎన్నికల అధికారి టి వీ సిరిల్ తెలిపారు.

పెన్ పవర్

ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో రిటైర్.. 23 ఏళ్ల ప్రస్థానానికి ముగింపు



ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో సంచలన నిర్ణయం తీసుకున్నాడు. పోర్చుగల్ జాతీయ జట్టు తరఫున తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించాడు. 23 ఏళ్ల పాటు సాగిన ప్రస్థానానికి వీడ్కోలు చెబుతూ సోషల్ మీడియాలో భావోద్వేగ వీడియోను పంచుకున్నాడు. పోర్చుగల్ తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా, అత్యధిక గోల్స్ చేసిన ఫుట్‌బాలర్‌గా రికార్డులు సృష్టించిన 41 ఏళ్ల రొనాల్డో.. ఇకపై జాతీయ జట్టు తరఫున మైదానంలో కనిపించడు. తనకు ఎంతో ప్రత్యేకమైన 7వ నంబర్ జెర్సీని తర్వాతి తరం ఆటగాడికి అందించనున్నట్లు వెల్లడించాడు.

"జాతీయ జట్టు తరఫున మైదానంలో నా ప్రయాణం నేటితో ముగుస్తోంది. నేను సాగించిన ప్రస్థానం పట్ల గర్వంగా ఉంది. పోర్చుగల్ కోసం నా శక్తినంతా ధారపోశాననే సంతృప్తితో వీడ్కోలు చెబుతున్నా" అని రొనాల్డో తన సందేశంలో పేర్కొన్నాడు. అభిమానులు, కుటుంబ సభ్యులు, తనతో కలిసి ఆడిన సహచరులకు కృతజ్ఞతలు తెలిపాడు. 7వ నంబర్ జెర్సీ ఇక మరొకరి సొంతమైనా.. దానిని ధరించిన గర్వం తనకు ఎప్పటికీ ఉంటుందని చెప్పాడు.

కోచ్‌తో వివాదం.. చివరి రోజుల్లో కలకలం

రొనాల్డో అంతర్జాతీయ కెరీర్ ముగింపు ప్రకటనకు ముందు పోర్చుగల్ జట్టులో పరిణామాలు చర్చనీయాంశమయ్యాయి. ప్రధాన కోచ్ జార్జ్ జీసస్‌తో అతడికి విభేదాలు తలెత్తాయి. సెప్టెంబర్ 27న నార్వేతో జరిగిన నేషన్స్ లీగ్ మ్యాచ్‌లో పోర్చుగల్ 2-1తో గెలిచినా.. రొనాల్డోకు ఒక్క నిమిషం కూడా ఆడే అవకాశం దక్కలేదు. ఫిట్‌నెస్ నిర్వహణలో భాగంగా తనకు విశ్రాంతి ఇస్తారని తొలుత చెప్పారని, ఆ తర్వాత నార్వేతో మ్యాచ్‌లో సుమారు 30 నిమిషాలు ఆడిస్తానని కోచ్ హామీ ఇచ్చాడని రొనాల్డో వెల్లడించాడు. విరామ సమయంలో వార్మప్ చేసినా మైదానంలోకి దిగే అవకాశం రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశాడు.

మ్యాచ్ తర్వాత మీడియాకు పరిస్థితిని వివరిస్తానని కోచ్ తనతో అంగీకరించిన విషయానికి భిన్నంగా మాట్లాడాడని రొనాల్డో ఆరోపించాడు. అయితే జట్టును ఎంపిక చేసే బాధ్యత తనదేనని జీసస్ స్పష్టం చేశారు. ఈ వివాదం నేపథ్యంలో డెన్మార్క్‌తో మ్యాచ్‌కు ముందు కోపెన్‌హేగన్‌లోని జట్టు శిబిరం నుంచి రొనాల్డో వెళ్లిపోయాడు. దీనిపై పోర్చుగల్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. అనంతరం తన నిర్ణయం తప్పేనని అంగీకరించిన రొనాల్డో.. సహచర ఆటగాళ్లు, అభిమానులకు క్షమాపణలు చెప్పాడు.ఈ ఘటనపై పోర్చుగల్ ఫుట్‌బాల్ సమాఖ్య అతడికి 30 రోజుల సస్పెన్షన్‌తో పాటు 255 యూరోల జరిమానా విధించింది. అయితే ఆ శిక్షను వెనక్కి తీసుకోవడంతో తర్వాతి మ్యాచ్‌లకు అతడు అందుబాటులో ఉండే అవకాశం లభించింది. 2026 ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలకాలని గతంలో భావించిన రొనాల్డో.. సమాఖ్య అధ్యక్షుడు పెడ్రో ప్రోయెంకా సూచనతో ఆ నిర్ణయాన్ని పునరాలోచించినట్లు కథనంలో పేర్కొన్నారు.

రొనాల్డో రికార్డుల ప్రస్థానం

2003 ఆగస్టులో కజకిస్థాన్‌తో మ్యాచ్ ద్వారా పోర్చుగల్ జట్టులోకి అడుగుపెట్టిన రొనాల్డో.. ఆ మరుసటి ఏడాదే యూరో 2004 ఫైనల్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో గ్రీస్ చేతిలో పోర్చుగల్ ఓడిపోయినా.. జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. 2006 ప్రపంచకప్, 2012 యూరో కప్‌లలో పోర్చుగల్ సెమీఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. 2016 యూరో కప్ ఫైనల్‌లో ఫ్రాన్స్‌తో తలపడిన సమయంలో గాయంతో తొలి అర్ధభాగంలోనే రొనాల్డో మైదానం వీడాడు. అయినప్పటికీ పక్కన నిలబడి సహచరులను ఉత్సాహపరిచాడు. అదనపు సమయంలో ఎడెర్ చేసిన గోల్‌తో పోర్చుగల్ తొలి యూరో కప్ టైటిల్‌ను అందుకుంది. 2019లో స్విట్జర్లాండ్‌పై సెమీఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించి నేషన్స్ లీగ్ తొలి టైటిల్ గెలవడంలోనూ రొనాల్డో కీలక పాత్ర పోషించాడు. 2025లో స్పెయిన్‌తో ఫైనల్‌లోనూ గోల్ చేసి రెండోసారి నేషన్స్ లీగ్ విజేతగా నిలిచిన జట్టులో భాగమయ్యాడు.

పోర్చుగల్ తరఫున 234 మ్యాచ్‌లు ఆడి 146 గోల్స్ చేసిన రొనాల్డో.. పురుషుల అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో ఈ రెండు విభాగాల్లోనూ ప్రపంచ రికార్డులు నెలకొల్పాడు. 2026 ప్రపంచకప్‌లో ఆరు వేర్వేరు టోర్నీల్లో గోల్స్ చేసిన తొలి ఆటగాడిగా మరో ఘనత సాధించాడు. యూరో కప్ చరిత్రలో అత్యధికంగా 14 గోల్స్, 30 మ్యాచ్‌లు ఆడిన రికార్డులు కూడా అతడి పేరిటే ఉన్నాయి.

పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించిన భారత్.. షేక్‌హ్యాండ్ ఇచ్చి కూల్ చేసిన ఇండియన్ ప్లేయర్స్



బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని నేషనల్ స్టేడియం వేదికగా (గురువారం, నవంబర్ 5, 2026) జరిగిన శాఫ్ ఛాంపియన్ షిప్ 2026 గ్రూప్-బి ప్రారంభ పోరులో భారత ఫుట్‌బాల్ జట్టు 3--2 గోల్స్ తేడాతో పాకిస్తాన్‌పై అదరిపోయే విక్టరీ సాధించింది. దాయాదిపై గెలుపుతో గ్రూప్-బి పాయింట్ల పట్టికలో ఇండియా టాప్‌లోకి దూసుకెళ్లగా.. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేసుకోవడం హాట్ టాపిక్ గా మారింది.

ఫస్ట్ హాఫ్‌లో సుహైల్ భట్ ఊచకోత:

మ్యాచ్ ప్రారంభం నుంచే పాకిస్తాన్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన టీమిండియా వరుస గోల్స్‌తో విరుచుకుపడింది. ముఖ్యంగా సుహైల్ అహ్మద్ భట్ మ్యాచ్ ప్రారంభమైన 14వ నిమిషంలో తొలి గోల్, 20వ నిమిషంలో రెండో గోల్ సాధించి భారత్‌కు 2--0 లీడ్ దక్కేలా చేశాడు. ఇక 32వ నిమిషంలో మంగ్లెన్‌థాంగ్ కిప్జెన్ మూడో గోల్ సాధించి పాక్ డిఫెన్స్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. దీంతో పాక్ కు లభించిన పెనాల్టీ చాన్స్ నాన్-కన్వర్ట్ కావడంతో (షాయక్ దోస్తే మిస్ చేశాడు) టీమిండియా ఫస్ట్ హాఫ్ ని 3--0 లీడ్‌తో ముగించింది.

సెకండ్ హాఫ్‌లో పాక్ కమ్‌బ్యాక్ డ్రామా:

సెకండ్ హాఫ్‌లో పుంజుకున్న పాకిస్తాన్ మ్యాచ్ ముగిసే సమయంలో భారత్ పై తీవ్ర ఒత్తిడి పెట్టింది. అట్యాకింగ్ పెంచిన పాక్ తరఫున నజీబ్ ఉల్లా (91వ నిమిషం), ఆలమ్‌గిర్ ఫూజీ (94వ నిమిషం) ఇంజ్యూరీ టైమ్‌లో రెండు గోల్స్ కొట్టి మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చారు. అయితే, భారత డిఫెండర్లు చివరి క్షణాల్లో అద్భుతంగా కంట్రోల్ చేసి, 3--2తో విజయాన్ని ఖాయం చేసుకున్నారు. ఈ విజయంతో గ్రూప్-బిలో భారత్ అగ్రస్థానంలో నిలవగా.. తమ నెక్స్ట్ మ్యాచ్‌లో బుధవారం (నవంబర్ 11న) మాల్దీవులతో ఇండియా తలపడనుంది.

ఆర్సీబీ రిటెన్షన్ లిస్ట్ 2027: కోహ్లీ, పాటీదార్ సేఫ్.. ఛాంపియన్ టీమ్ నుంచి 6 స్టార్స్‌పై వేటు?



ఐపీఎల్ 2027 మిని వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ తమ జట్టు వ్యూహాలపై స్పష్టమైన ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. టైటిల్ విన్నింగ్ కోర్‌ను కాపాడుకుంటూనే, జట్టు బ్యాలెన్స్ కోసం కొందరు ఆటగాళ్లను రిలీజ్ చేసేందుకు యాజమాన్యం సిద్ధమైంది. విరాట్ కోహ్లీ, కెప్టెన్ రజత్ పటిదార్‌లతో పాటు ప్రధాన బౌలర్లను రిటైన్ చేసుకోనున్న ఆర్సీబీ.. రొమారియో షెఫెర్డ్, నువాన్ తుషార లాంటి కీలక ఆటగాళ్లకు గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

ఆర్సీబీ రిటైన్ చేసుకునే ఆటగాళ్లు :

ఆర్సీబీ జట్టు నిలకడను దెబ్బతీయకుండా ఉండేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ ప్రధాన ఆటగాళ్లను కొనసాగించనుంది.

బ్యాటింగ్ విభాగం: రికార్డుల వీరుడు విరాట్ కోహ్లీ, కెప్టెన్ రజత్ పాటిదార్, దేవదత్ పడిక్కల్, ఫిలిప్ సాల్ట్, టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, జోర్డాన్ కాక్స్.

ఆల్‌రౌండర్లు: కృనాల్ పాండ్యా, వెంకటేష్ అయ్యర్, జాకబ్ బెథెల్.

బౌలింగ్ విభాగం: జేమ్స్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్, రసిఖ్ దార్ సలామ్, సుయాష్ శర్మ, స్వప్నిల్ సింగ్, జాకబ్ డఫీ.

యంగ్ టాలెంట్: వికీ ఓస్త్వాల్, సాత్విక్ దేశ్‌వాల్, కనిష్క్ చౌహాన్, విహాన్ మల్హోత్రా.

బెంగళూరు వదిలేయబోతున్న ప్లేయర్లు

ఐపీఎల్ మిని వేలంలో కొత్త బౌలింగ్ ఆప్షన్ల కోసం పర్స్ బ్యాలెన్స్ పెంచుకోవడానికి ఆర్సీబీ కొందరిపై వేటు వేయబోతుంది.

రొమారియో షెఫెర్డ్, నువాన్ తుషార: విదేశీ కోటా సర్దుబాటులో భాగంగా వీరిద్దరినీ రిలీజ్ చేయనున్నారు.

యష్ దయాళ్: ఫిట్‌నెస్, లభ్యత ఆధారంగా యష్ దయాళ్‌ను వదిలేసే ఛాన్స్ ఉంది.

మంగేష్ యాదవ్: రూ. 5.20 కోట్లకు కొనుగోలు చేసినప్పటికీ, వేరొక వేరియేషన్ బౌలర్ కోసం ఇతడిని రిలీజ్ చేయవచ్చు.

ఇతర ఆటగాళ్లు: రిచర్డ్ గ్లీసన్, అభినందన్ సింగ్.

షెఫెర్డ్, దయాళ్, తుషారలను విడుదల చేయడం ద్వారా ఆర్సీబీ సుమారు రూ. 8.10 కోట్ల పర్స్ బ్యాలెన్స్‌ని మరింత పెంచుకోనుంది.

చిరంజీవి, బాలయ్య, వెంకటేష్, నాగార్జున కాంబోలో మూవీ రాబోతోందా?







గత కొన్ని సంవత్సరాల నుంచి వీళ్ళ నలుగురిని కలిపి సినిమా చేయడానికి చాలామంది దర్శకులు ప్రొడ్యూసర్లు ఆసక్తి చూపిస్తున్నప్పటికి అది కార్యరూపం దాల్చడం లేదు.

గత 4 దశాబ్దాలుగా తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తమకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకొని, తరాలు మారుతున్న బాక్సాఫీస్ వద్ద తిరుగులేని స్టార్లుగా వెలుగొందుతున్న నలుగురు దిగ్గజాలు చిరంజీవి,బాలయ్య, వెంకటేష్, నాగార్జున. ఇతర భాషల నుంచి ఎదురయ్యే పోటీని తట్టుకుని తెలుగు సినిమా ఇండస్ట్రీని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర వహించారు. సీనియర్ హీరోలుగా గుర్తింపును సంపాదించుకున్న ఈ నలుగురు హీరోలు ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోలతో పోటీ పడుతున్నారు. ఇప్పటికీ వాళ్ల నుంచి వచ్చే సినిమాలు ఇండస్ట్రీ రికార్డులను బ్రేక్ చేయగలుగుతున్నాయి.

టర్లకి సవాలుగా మారిందా

త కొన్ని సంవత్సరాల నుంచి వీళ్ళ నలుగురిని కలిపి నిమా చేయడానికి చాలామంది దర్శకులు ప్రొడ్యూసర్లు సక్తి చూపిస్తున్నప్పటికి అది కార్యరూపం దాల్చడం లేదు. రణం ఏంటంటే ఈ నలుగురు ఇమేజ్ ను బ్యాలెన్స్ స్తూ ఒక కథని రాయడం అనేది అసాధ్యం. ఒకరి ్యారెక్టర్ కి ఇంపార్టెన్స్ పెరిగితే మరొకరి కి ప్రాధాన్యత గ్గిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఆ థను హ్యాండిల్ చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని ఇప్పటికే చాలామంది రైటర్లు ప్రయత్నించి వదిలేసారు...

ఈ నలుగురిని కలిపే దర్శకులు ఉన్నారా?

ప్రస్తుతం ఇండస్ట్రీలో ఈ నలుగురితో సపరేట్ గా సినిమాలను చేస్తున్న దర్శకులు ఉన్నారు. కానీ వీళ్ళను కలిపి సినిమాలను చేయగలిగే దర్శకులు ఎవరున్నారు అనే దోరణిలో కొన్ని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీలో రాజమౌళికి ఈ నలుగురిని హ్యాండిల్ చేసే కెపాసిటి ఉంది. కానీ ప్రస్తుతం ఆయన వరల్డ్ సినిమా స్థాయికి వెళ్తున్నాడు. కాబట్టి ఈ నలుగురితో సినిమా చేయడం కష్టమనే చెప్పాలి.

ఇక తమిళ్ సినిమా ఇండస్ట్రీ విషయానికి వస్తే రీసెంట్ గా 'జైలర్ 2' సినిమాతో సూపర్ సక్సెస్ ని సాధించిన నెల్సన్ కి సైతం ఈ నలుగురి ఇమేజ్ ను హ్యాండిల్ చేస్తూ సక్సెస్ ని సాధించగలిగే కెపాసిటి ఉంది. కానీ దానికి తగ్గట్టు కథ దొరకాలి. అలాంటి కథని కనుక రాసుకోగలిగితే మాత్రం నెల్సన్ ప్రతి ఒక్కరి ఇమేజ్ కి తగ్గట్టుగా వాళ్ళను డిఫరెంట్ స్టైల్ లో చూపించే ప్రయత్నం చేస్తాడు. జైలర్ 2 రజనీకాంత్ ను డిఫరెంట్ గా ప్రజెంట్ చేస్తూ, భారీ లెవెల్లో ఎలివేట్ చేస్తూ ప్రతి ఒక్కరిని మంత్రముగ్ధుల్ని చేశాడు...

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965